కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శనివారం 8 ఫిబ్రవరి 2025
సంపుటి: 14, సంచిక: 310 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## మీసేవలో రేషన్ కార్డుల దరఖాస్తులు



**హైదరాబాద్ ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ మేరకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని మీసేవ కమిషనర్ ను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సూచించింది.



### సర్పంచ్ అభ్యర్థిని హత్య చేసిన మావోయిస్టులు

2

# నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

**పక్కాగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం**
**ఆప్ నేత కేజ్రీవాల్ ఆరోపణలపై రంగంలోకి ఏసీబీ**
**ఏసీబీ రాకను అడ్డుకున్న ఆప్ నేతలు**

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 7(నిఘా న్యూస్):** దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ముందు నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆప్ ఎమ్మెల్యే అభ్యర్థులకు భాజపా ఎరవేస్తోందని కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై విచారణ చేపట్టాలని లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశించారు. దీంతో తక్షణమే రంగంలోకి దిగిన ఏసీబీ బృందం ఆప్ అధినేతకు లీగల్ నోటీసు పంపించింది. ఈ ఆరోపణలకు సంబంధించి ఆధారాలు చూపాలని అందులో పేర్కొంది. ఎన్నికల ఫలితాలకు ముందు రోజే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ఈ నెల 5న ఢిల్లీ ఎన్నికలు జరగగా 8న శనివారం ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఇందుకు ఇసి విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. 70 స్థానాలు ఉన్న అసెంబ్లీలో బిజెపి, ఆప్ మధ్య పోటాపోటీ జరిగింది. ఎగ్జిట్ పోల్ సర్వేలన్నీ బిజెపికి అనుకూలంగా ఉన్నాయని వెల్లడించాయి ఈ క్రమంలో పార్టీ మారేందుకు 16 మంది ఆప్ అభ్యర్థులకు భాజపా లంచాలు ఇవ్వజూపిందంటూ కేజ్రీవాల్ ఎక్స్‌లో చేసిన పోస్టును ప్రస్తావిస్తూ.. ఆ ట్వీట్ చేసింది మీరేనా? అని నిర్ధరించాలని ఏసీబీ పేర్కొంది. ఆ ఆరోపణలకు సంబంధించి పూర్తి సమాచారం ఇవ్వాలని కోరింది. ఫోన్ కాల్ అందుకున్న ఆ 16మంది అభ్యర్థులు ఎవరు? వారికి వచ్చిన నంబర్లు, సంబంధిత సమాచారాన్ని అందించాలని తెలిపింది. దీంతోపాటు ఢిల్లీ ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేలా ఆరోపణలు చేస్తున్నందుకు చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరించాలని హెచ్చరించింది. ఆప్ ఎమ్మెల్యే అభ్యర్థులకు ఎరవేసి, తమ పార్టీని అస్థిరపరచేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందని అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల ఆరోపించారు. ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా.. ఏసీబీ విచారణకు ఆదేశించారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన అవినీతి నిరోధక శాఖ అధికారుల బృందం.. ఫిరోజ్‌షా రోడ్డులో ఉన్న కేజ్రీవాల్ నివాసానికి వెళ్లింది. ఈ చర్యలను తీవ్రంగా వ్యతిరేకించిన ఆప్ నేతలు.. ఏసీబీ అధికారులను లోపలకు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత

..మిగతా 2లో





### ప్రధాని మోదీతో హీరో నాగార్జున కుటుంబం భేటీ

2

# మంత్రివర్గ విస్తరణ... ఇప్పట్లో లేనట్టే

**నేను రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ కోరలేదు: రేవంత్ రెడ్డి**

**టీపీసీసీ కూర్పు, మంత్రివర్గ విస్తరణలో ఎవరిని సిఫారసు చేయలేదు**

## ఒకటి రెండు రోజుల్లో తెలంగాణ పీసీసీ కార్యవర్గం ప్రకటన

- పని చేసుకుంటూ పోవడమే నా లక్ష్యం
- తెలంగాణలో జరుగుతున్న విషయాలన్నీ అధిష్టానానికి తెలుసు
- ఎప్పుడు ఏది చేయాలో అధిష్టానం నిర్ణయిస్తుంది
- చట్ట ప్రకారమే విపక్ష నేతల అరెస్టులు ఉంటాయి
- ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి మీడియాతో చిట్ చాట్

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 7(నిఘా న్యూస్):** రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ విస్తరణ ఎప్పుడు ఉండాలి.కొత్త మంత్రులుగా ఎవరు ప్రమాణం చేస్తారు అనేది హైకమాండ్ డిసైడ్ చేస్తుందని, ఇందులో నా జోక్యం ఏవిరీ లేదని స్పష్టం చేశారాయన. ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి విరీడియా చిట్ చాట్ లో ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే విషయంలోనూ స్పందించారు. నేను ఎవర్నీ సిఫార్సు చేయలేదని వెల్లడిరచారు. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయటమే లక్ష్యంగా పని చేస్తున్నానని.. పార్టీలో జరిగే ప్రతి విషయం అధిష్టానానికి తెలుసు అన్నారు. ఇప్పటి వరకు రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోరలేదని వివరణ ఇచ్చారు. రాహుల్ గాంధీతో తన అనుబంధం ఏంటో తెలియని వాళ్లే ఏదేదో మాట్లాడుతున్నారని వివరించారాయన. పని చేసుకుంటూ పోవటమే నాకు తెలుసు అని, ప్రతి విషయానికి వివరణ ఇచ్చుకుంటూ వెళ్లను అంటూ స్పందించారాయన. తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తాను రాహుల్ ఇంటర్వ్యూ కోరలేదని కూడా అన్నారు. అయితే పిసిసి కూర్పు

..మిగతా 2లో



### మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు

## షెడ్యూల్ ఖరారు

**10 నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో పర్యటన**

**12, 13 తేదీల్లో అమెరికాలో టూర్**



**న్యూఢిల్లీ ఫిబ్రవరి 7(నిఘా న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 10నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో; 12, 13 తేదీల్లో అమెరికాలో ఆయన పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. పారిస్‌లో జరిగే కృత్రిమ మేధ సదస్సులో పాల్గొనేందుకు ఈ నెల 10వ తేదీన మోదీ ఫ్రాన్స్‌కు బయల్దేరి వెళ్లనున్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారని తెలిపారు. కెడారచీ

..మిగతా 2లో



### సరిహద్దుల్లో పాక్

## చొరబాట్లు భగ్నం

**ఏడుగురిని హతమార్చిన భద్రతా బలగాలు**

**శ్రీనగర్, ఫిబ్రవరి 7(నిఘా న్యూస్):** భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించాలన్న పాక్ ఉగ్రవాదుల కుట్రలను భద్రతా బలగాలు భగ్నం చేశాయి. నియంత్రణ రేఖను దాటేందుకు యత్నిస్తుండగా ఏడుగురు చొరబాటుదారులను హతమార్చాయి. మృతుల్లో పాకిస్థాన్ ఆర్మీ సిబ్బంది కూడా ఉన్నట్లు తెలుస్తోంది. జమ్మూ కశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో గల కృష్ణ ఘాటి సెక్టార్‌లో ఫిబ్రవరి 4- 5 మధ్యరాత్రి వేళ ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. నియంత్రణ రేఖను దాటి భారత ఫార్వర్డ్ పోస్ట్‌పై దాడికి యత్నిస్తున్న పాకిస్థాన్ బోర్డర్ యాక్షన్ టీమ్‌పై సైన్యం మెరుపుదాడికి పాల్పడింది. ఈ క్రమంలో జరిగిన కాల్పుల్లో ఏడు గురు చొరబాటుదారులు హతమైనట్లు ఆర్మీ వర్గాలు తెలిపాయి. మృతుల్లో 2-3 పాకిస్థానీ ఆర్మీ రెగ్యులర్స్ ఉన్నట్లు పేర్కొన్నాయి. మిగతా వారు ఉగ్రవాదులని, వారు అల్-బదర్ గ్రూప్‌నకు చెందిన వారై ఉంటారని సదరు వర్గాలు తెలిపాయి. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శాంతి మంత్రం వల్లెవేసిన కొద్ది రోజులకే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. కశ్మీర్ సహా అన్ని సమస్యలన్నింటినీ భారత్‌తో

..మిగతా 2లో

### ఆర్టీజీఎస్ పనితీరు

# ఆదర్శనీయం

**బోత్సావానా ప్రభుత్వ సలహాదారు**




**అమరావతి, ఫిబ్రవరి 7(నిఘా న్యూస్):** ఆర్టీజీఎస్ పనితీరు ఆదర్శనీయమని ఆఫ్రికా దేశాల్లో ఒకటైన బోత్సవానా దేశ ప్రతినిధులు ప్రశంసించారు. బోత్సావాన దేశ ప్రభుత్వ సలహాదారు అర్బన్ బసిమా దబుతా శుక్రవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (కేంద్రాన్ని సందర్శించారు. ఆర్టీజీఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె. దినేష్ కుమార్ ఆయనకు స్వాగతం పలికి, ఆర్టీజీఎస్ పనితీరు

..మిగతా 2లో

## ఆర్‌బీఐ రెపోరేటు తగ్గింపు

గృహరుణ వినియోగదారులకు
తగ్గనున్న ఈఎంఐ
కీలక వడ్డీరేట్లపై
ఆర్‌బీఐ సంచలన నిర్ణయం
చాలాకాలం తరవాత రెపోరేటు
0.25 శాతం మేర తగ్గింపు
ద్రవ్య పరపతి విధాన కమిటీ కీలక నిర్ణయం
వివరాలు వెల్లడించిన
ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా




2

### 24 నుంచి ఏపీ అసెంబ్లీ

## బడ్జెట్ సమావేశాలు

**ఉభయసభల్లో గవర్నర్ ప్రసంగం**

**తొలిసారి బడ్జెట్ ప్రవేశ పెడుతున్న మంత్రి కేశవ్**



**అమరావతి, ఫిబ్రవరి 7(నిఘా న్యూస్):** ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 24 నుంచి జరగనున్నాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు తెరలేవనుంది. ఈ నెల 27న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో చర్చ చేపట్టనున్నారు. తొలిసారిగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలను మొత్తం 15 పని దినాల పాటు నిర్వహించాలనే యోచనలో కూటమి ప్రభుత్వం ఉంది. మొదటి రోజు బీఏసీ సమావేశం తర్వాత సభ జరిగే

..మిగతా 2లో

### ఒంగోలు రూరల్ పోలీసుల ముందుకు వర్మ



2



## సర్పంచ్ అభ్యర్థిని హత్య చేసిన మావోయిస్టులు


**చింతూరు ఫిబ్రవరి 7( నిఘా న్యూస్):** చత్తీస్గడ్ రాష్ట్రంలోని దంతివాడ జిల్లా అరన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి యోగ బర్సే(45) ను మావోయిస్టులు గొంతు కోసి హత్యగావించారు. గురువారం అర్ధరాత్రి తన ఇంట్లో నిద్రిస్తుండగా గొడ్డలితో తలుపులు పగలగొట్టి కుటుంబ సభ్యుల ఎదుట గొంతు కోసి హత్య చేశారు. గతంలో మృతుడు జోగా సిపిఐ పార్టీలో పనిచేసేవాడు. కొన్నేళ్ల క్రితమే కాంగ్రెస్ సభ్యత్వం తీసుకున్నాడు. యోగా మృతితో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.



## మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారు


మొదటి పేజీ తరువాయి...

థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్‌ను ప్రధాని పరిశీలించ నున్నారని మిస్రీ తెలిపారు. అనంతరం 12వ తేదీ సాయంత్రానికి వాషింగ్టన్ డీసీకి చేరుకోనున్న మోదీ.. 13వ తేదీన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అవుతారని సమాచారం. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి భేటీ కాబోతున్న ప్రధాని మోదీ.. ఈ సందర్భంగా ఆయనతో పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముంది. పలు దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో మోదీ అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.



## ఒంగోలు రూరల్ పోలీసుల ముందుకు వర్మ

**ఒంగోలు, ఫిబ్రవరి 7(నిఘా న్యూస్):** వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మపై గతేడాది ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు ఆయిన సంగతి తెలిసిందే. రామ్ గోపాల్ వర్మ ఎక్స్ ఖాతాలో వ్యూహం సినిమా పోస్టర్లు పోస్ట్ చేసి చంద్రబాబు, పవన్, లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మద్దిపాడుకు చెందిన టీడీపీ నేత రామలింగం ఫిర్యాదు చేసారు. అప్పట్లో విచారణకు రావాల్సిందిగా రామ్ గోపాల్ వర్మకు ప్రకాశం జిల్లా పోలీసులు నోటీసులు ఇచ్చారు . కానీ కొన్ని నెలలుగా విచారణకు హాజరు కాకుండా డుమ్మా కొట్టాడు రామ్ గోపాల్ వర్మ. ఈ క్రమంలో శుక్రవారం ఒంగోలు రూరల్ సీఐ కార్యాలయంలో విచారణకు సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ హాజరయ్యాడు. ఈ కేసులో తనను అరెస్ట్ చేయకుండా గతంలో ముందస్తు బెయిల్ తెచుకున్నాడు. అయితే పోలీసుల విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశాలు ఇవ్వడంతో నేడు పోలీసుల ముంగిట హాజరయ్యాడు. రామ్ గోపాల్ వర్మ విచారణకు వస్తున్న నేపథ్యంలో మద్దిపాడు మండలం వెల్లంపల్లి వద్ద వైసీపీ మర్యాద పూర్వకంగా కలిసారు. రామ్ గోపాల్ వర్మను కలిసిన వారిలో మాజీ మంత్రి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఉన్నారు. అలాగే ఒంగోలు రూరల్ సీఐ కార్యాలయం వద్దకు వైసీపీ శ్రేణులు చేరుకొని రామ్ గోపాల్ వర్మను కలిసారు. రామ్ గోపాల్ వర్మ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అనుచిత పోస్ట్ లు పెట్టడంపై ఎవరి ప్రాయమేమైనా ఉందా అని పోలీసులు ఆరా తీయనున్నారు.



## నేనెప్పుడూ ప్రలోభాలకు లొంగలేదు

### జగన్ వ్యాఖ్యలపై విజయసాయి స్పందన

**అమరావతి, ఫిబ్రవరి 7(నిఘా న్యూస్):** తాను వ్యక్తిత్వం ఉన్న వ్యక్తినని, ఎప్పుడూ ఎలాంటి ప్రలోభాలకు లొంలేదని, వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. 'నేను వ్యక్తిగత జీవితంలోనూ విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్ ఉన్న వాడిని. అందుకే ఎవరికీ, ఎలాంటి ప్రలోభాలకీ లొంగలేదు. భయం అనేది నాలో ఏ అణువు లోనూ లేదు. అందుకే రాజ్యసభ పదవిని, పార్టీ పదవుల్ని, రాజకీయాలను వదులుకున్నా' అని పేర్కొన్నారు. 'మా రాజ్యసభ సభ్యుల్లో సాయిరెడ్డితో కలిపితే పోయింది నలుగురు. రాజకీయాల్లో ఉన్నపుడు విశ్వసనీయతకు అర్థం తెలిసి ఉండాలి. మనంతట మనమే ప్రలోభాలకు లొంగో, భయపడో రాజీపడి అటువైపు పోతే మన వ్యక్తిత్వం, విలువ, విశ్వసనీయత ఏంటి? సాయిరెడ్డికైనా, పోయిన ముగ్గురు ఎంపీలకైనా ఇంకా ఒకరో ఇద్దరో పోతే వాళ్లకైనా అంతే, వైకాపా ఈ రోజు ఉందీ అంటే వారి వల్ల కాదు. దేవుడి దయ, ప్రజల ఆశీస్సులతోనే ఉంది' అని జగన్ గురువారం అన్నారు.

# ఆర్టీజీఎస్ పనితీరు ఆదర్శనీయం




మొదటి పేజీ తరువాయి...

గురించి వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల నుంచి ఆర్టీజీఎస్ వ్యవస్థ రూపుదిద్దుకుందని, అటు ప్రభుత్వానికి, ఇటు పౌరులకు మధ్య ఈ సంస్థ ఒక వారధిగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న మెరుగైన సేవలు అందించడంలో ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారాన్ని అందిస్తుందని చెప్పారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల మధ్య ఉన్న డేటా అనుసంధానం చేసి ఒక డేటా లేక్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ సేవలను మరింత సరళతరం చేయడంలో ఈ సంస్థ దోహదపడుతోందని వివరించారు. డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డ్రోన్స్ తదితర సాంకేతి సదుపాయలన్నీ ఉపయోగించుకోవడానికి ప్రత్యేక హబ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఒకే చోట అన్ని సేవలు సులభంగా పొందేలా ప్రభుత్వం ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్‌ను అందిస్తోందని చెప్పారు. ఇందులో ప్రస్తుతం 161 సేవలు అందిస్తున్నామని, తదుపరి అన్ని రకాల సేవలు ఇందులోనే పౌరులు పొందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. బోత్సవానా ప్రభుత్వ సలహాదారు బసిమా దబుతా మాట్లాడుతూ ఆర్టీజీఎస్ పనితీరు గురించి విని తాము ఈ కేంద్రాన్ని సందర్శించి స్వయంగా దీని పని తీరు తెలుసుకోవాలని వచ్చామన్నారు. ఈ సంస్థ పనితీరు అద్భుతంగా, ఆదర్శనీయంగా ఉందని చెప్పారు. తమ దేశంలో కూడా పౌరులకు మెరుగైన సేవలందించేలా ఈ తరహా వ్యవస్థ ఏర్పాటు చేసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఆర్టీజీఎస్ డిప్యూటీ సీఈఓ మాధురి తదితరులు పాల్గొన్నారు.

## 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

మొదటి పేజీ తరువాయి...




రోజుల సంఖ్యపై స్పష్టత రానుంది. ఫిబ్రవరి 28న బ్జడెట్ ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో, సభకు పూర్తి స్థాయి సబ్జెక్టుతో సిద్ధమై రావాలని సీఎం చంద్రబాబు మంత్రులకు స్పష్టం చేశారు. సాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేమని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని తాను విశ్వసిస్తానని అన్నారు. ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రుల ర్యాంకులపై గురువారం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే తమ ఆలోచనగా పేర్కొన్నారు. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చామని తెలిపారు. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదన్నారు. ఎవరినీ తక్కువ చేయడానికి కాదని సీఎం స్పష్టం చేశారు. 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా క్యాబినెట్ సహచర మంత్రులమంతా పనిచేస్తున్నాం. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాం. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్టాన్ని అగ్రగామిగా నిలబెట్టగలమని, ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు.




## నీతి ఆయోగ్ బృందంతో సీఎం చంద్రబాబు భేటీ

**అమరావతి, ఫిబ్రవరి 7(నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరి నేతృత్వంలోని బృందం సమావేశమైంది. భేటీ కోసం శుక్రవారం ఉదయం సచివాలయానికి చేరుకుంది నీతి ఆయోగ్ బృందం. ఈ సందర్భంగా సుమన్ బేరీ నేతృత్వంలోని నీతి ఆయోగ్ ప్రతినిధి బృందానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులతో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ భేటీ అవనున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వికసిత్ ఏపీ - 2047 విజన్ డాక్యుమెంట్‌పై చర్చించనున్నారు. ఏపీలో అమలు చేస్తోన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై భేటీలో చంద్రబాబు, పయ్యావుల చర్చించనున్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలే 16వ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ పనగారియాను సీఎం చంద్రబాబు, పయ్యావుల కలిసిన విషయం తెలిసిందే. నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంలో కీలక బృందం ఈరోజు ఏపీకి వచ్చారు. ఏ.ముత్తు కుమార్ ఐఏఎస్, పార్థసారథి రెడ్డి ఐఏఎస్. కె. కిషోర్ భేటీలో పాల్గొన్నారు. అలాగే నీతిఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీ ఈ భేటీకి ప్రాతినిధ్యం వహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, వికసిత్ ఏపీ-2047 విజన్ డాక్యుమెంట్‌పై ప్రధానంగా చర్చించనున్నారు. ఏపీకి ఉన్న అప్పులు వాటితో పాటు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై సమావేశంలో చర్చ జరుగనుంది. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితిని వారికి వివరించనున్నారు. 16వ ఫైనాన్స్ కమిషన్‌ను కూడా కలిసిన నేపథ్యంలో రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రప్పించుకోవడంతో పాటు పన్నుల్లో వాటా, వివిధ కేంద్ర ప్రయోజిత పథకాల్లో రావాల్సిన వాటాలపైన రాష్ట్రం తీసుకుంటున్న చర్యలు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై వీరి భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగే అవకాశం ఉంది.




## నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

మొదటి పేజీ తరువాయి...

నెలకొంది. ఎటువంటి లీగల్ నోటీసులు లేకుండా అధికారులు వచ్చారని, గంటన్నర తర్వాత నోటీసులు అందించారని ఆప్ లీగల్ సెల్ అధ్యక్షుడు సంజీవ్ నాసియార్ పేర్కొన్నారు. భాజపాతో కలిసి ఎల్జీ ఈ డ్రామా నడిపిస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, కేజ్రీవాల్ ఆరోపణలు సరైనవేనని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ స్పష్టం చేశారు. 16మంది కంటే ఎక్కువ మందిని ఆప్ నుంచి దూరం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.



## ప్రధాని మోదీతో హీరో నాగార్జున కుటుంబం భేటీ

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 7(నిఘా న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీతో టాలీవుడ్ హీరో అక్కినేని నాగర్జున ఫ్యామిలీ భేటీ అయింది. కుటుంబ సమేతంగా ప్రధాని మోడీని కలిసేందుకు అక్కినేని నాగార్జున, అమల, చైతన్య, శోభిత ధూళిపాళ్ల పార్లమెంటుకు వెళ్లారు. కాగా, హీరో నాగార్జున గతంలో పలుమార్లు ప్రధాని మోదీని కలిశారు. ఇటీవల టాలీవుడ్ దిగ్గజం అక్కినేని నాగేశ్వరరావుపై నరేంద్ర మోదీ ప్రశంసలు కూడా కురిపించారు. భారతీయ సినిమాకు నాగేశ్వరరావు చేసిన కృషిని 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర కొనియాడారు. మోదీ చేసిన వ్యాఖ్యలకు హీరో నాగార్జున సోషల్ మీడియా వేదికగా స్పందించి ధన్యవాదాలు తెలిపారు.



## మంత్రివర్గ విస్తరణ... ఇప్పట్లో లేనట్టే

మొదటి పేజీ తరువాయి...

ఓ కొలిక్కి వచ్చినట్లేనని అన్నారు. 'మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్ఠానానిదే తుది నిర్ణయం. నేను ఎవరి పేరు ప్రతిపాదించలేదు. ప్రతిపక్ష నేతలపై కేసుల విషయంలో చట్ట ప్రకారమే వెళ్తాం. త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలనే ఆలోచన మాకు లేదు. సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నాం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని కులగణన సర్వే చేశాం. కులగణనతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయింది. పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చింది. దీనిపై ఒకట్రెండు రోజుల్లో ప్రకటన ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ నేను కోరలేదు. రాహుల్‌తో నా అనుబంధంపై తెలియనివాళ్లు మాట్లాడితే నాకేంటి? ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్ఠానం దృష్టిలో ఉంటాయి. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే ఉంటా. వ్యక్తిగత నిర్ణయాలు ఎప్పుడూ ఉండవు అని అన్నారు. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే నా లక్ష్యం. పని చేసుకుంటూ పోవడమే నాకు తెలుసు. ప్రతి ఒక్క విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదు. కులగణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగారు. బీసీలు పెరిగిన విషయాన్ని లెక్కలతో సహా చూశాక భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ అసెంబ్లీలో అంగీకరించారని సీఎం వివరించారు.

## ఆర్‌బీఐ రెపోరేటు తగ్గింపు

**ముంబై, ఫిబ్రవరి 7(నిఘా న్యూస్):** గృహ రుణ వినియోగదారులకు ఎట్టకేలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త చెప్పింది. రెపోరేట్‌ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో దాని ప్రభావం గృహరుణదారులకు ఊరట కలిగించనుంది. ద్రవ్యోల్బణాన్ని దృష్టిలోపెట్టకుంటూనే వృద్ధికి ఊతం ఇవ్వాలన్న ఉద్దేశంతో 25 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును తగ్గిస్తున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. దీనికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని చెప్పారు. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో రెపోరేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గింది. ఐదేళ్ల నుంచి వడ్డీ రేట్లు పెరగడం తప్ప.. తగ్గడం చూడని హోమ్‌లోన్ కస్టమర్లకు ఇది ఊరట కల్పించే అంశమనే చెప్పాలి. ఆ మేరకు ఈఎంఐ తగ్గనుంది. ఆర్‌బీఐ తగ్గించిన రెపో రేటు పావు శాతమే అయినప్పటికీ గృహరుణ వినియోగదారులు నెలవారీ చెల్లించే ఈఎంఐలో చాలావరకు తేడా కనిపిస్తుంది. ఉదాహరణకు 20 ఏళ్ల కాలవ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకుంటే... 9 శాతం వడ్డీ అనుకుంటే నెలకు రూ.44,986 చెల్లించాల్సి ఉంటుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఆ మొత్తం రూ.44,186కు తగ్గనుంది. అంటే దాదాపు నెలకు రూ.800 ఆదా అవుతుంది. గృహరుణం తీరడానికి ఇంకా పదేళ్ల సమయం ఉందనుకుంటే 120 నెలలకు రూ.800 చొప్పున దాదాపు రూ.96వేల వరకు మిగులుతుంది. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణ గ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉండబోతున్నాయి. ఒకటి ఈఎంఐ తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోమని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. పై ఉదాహరణనే మళ్లీ తీసుకుంటే.. రూ.50 లక్షల రుణంపై 9 శాతం వడ్డీ రేటు కింద 20 ఏళ్లకు 57.96 లక్షలు వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో 8.75 శాతం వడ్డీ తగ్గినప్పుడు ఈఎంఐని స్థిరంగా కొనసాగిస్తే.. దాదాపు 10 నెలల గడువు తగ్గుతుంది. దీంతో వడ్డీ మొత్తం 53.6 లక్షలకు తగ్గుతుంది. తద్వారా రూ.4 లక్షలపైనే ఆదా అవుతుంది. కాబట్టి రుణ కాల్యవధి ఆప్షన్‌ను




ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. 2025 బడ్జెట్ తర్వాత రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో 6.50 ఉన్న రెపో రేటు 6.25శాతంకి తగ్గింది. ఇది గృహ రుణ గ్రహీతలకు ఉపశమనంగా ఉంటుంది. వడ్డీ రేట్లు, ఈఎంఐలు తగ్గేందుకు అవకాశం ఉంటుంది. ఫ్లోటింగ్ రేట్ లోన్ల కింద ఉన్న రుణగ్రహీతలు తక్కువ వడ్డీ రేట్ల నుండి ప్రయోజనం పొందుతారు. బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు ఈ రేటు తగ్గింపు ప్రయోజనాలను రుణగ్రహీతలకు పూర్తిగా ప్రసారం చేయడానికి కొంత సమయం పట్టవచ్చు, ఇది వారి పాలసీలపై ఆధారపడి ఉంటుంది.తక్కువ రుణ వ్యయాలు రియల్ ఎస్టేట్ మార్కెట్లో గృహ రుణాలకు డిమాండ్‌ను పెంచుతాయని, గృహనిర్మాణాన్ని మరింత సరసమైనదిగా మారుస్తుందని, రంగ వృద్ధిని ఉత్తేజపరుస్తుందని భావిస్తున్నారు. ఇది గృహ కొనుగోలు దారులు, డెవలపర్‌లకు సానుకూల పరిణామం, ఇది అమ్మకాలు పెరగడానికి, కొత్త ప్రాజెక్టు ప్రారంభాలకు దారితీస్తుంది.



## సరిహద్దుల్లో పాక్ చొరబాట్లు భగ్నం

మొదటి పేజీ తరువాయి...

సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నట్లు ఇటీవల ఆయన ఓ కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. జైషే మహ్మద్, లష్కరే తోయిబా వంటి ఉగ్ర సంస్థలు తాజాగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో కశ్మీర్ సంఘీభావ దినం పేరుతో సంయుక్త సదస్సు నిర్వహించినట్లు తెలిసింది. దీనికి హమాస్ కూడా హాజరైనట్లు ప్రచారం జరిగింది. దీంతో భారత నిఘా వర్గాలు అప్రమత్తమయ్యాయి.

## టీటీడీ బోర్డు రద్దు చేయాలన్న పిటిషన్ కొట్టివేత



**న్యూఢిల్లీ ఫిబ్రవరి 7(నిఘా న్యూస్):** తితిదే బోర్డును రద్దు చేయాలన్న పిటిషన్‌ను సుప్రీంకోర్టుకొట్టివేసింది. తితిదే బోర్డు, తిరుపతి తొక్కిసలాట ఘటనపై రామచంద్ర యాదవ్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. సర్వోన్నత న్యాయస్థానం పర్యవేక్షణలో విచారణ జరగాలని, తొక్కిసలాట ఘటనలో పరిహారం పెంచాలని అందులో పేర్కొన్నారు. ఈ క్రమంలో సీజే జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. పిటిషన్‌లో పేర్కొన్న అంశాలపై ఎలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడంలేదని పేర్కొంది. పిటిషన్‌పై విచారణకు నిరాకరించింది.

## శ్రీవారి సేవలో కార్పొరేటర్ బన్నాల




**చిలుకానగర్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ తన జన్మదినాన ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని శుక్రవారం తిరుమలకి రావడం జరిగిందని తెలుపుతూ ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు కేసీఆర్, కేటీఆర్, బండారి లక్ష్మారెడ్డిపై, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ముఖ్యంగా ఉప్పల్ నియోజకవర్గం ప్రజల పై ఉండాలని కోరానని తెలిపారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బన్నాల కుటుంబ సభ్యులు, కార్పొరేటర్ గీతా ప్రవీణ్, సోదరి వాణి, వారి కుమారులు సాయిరామకృష్ణ, సాయి అక్షయ్ పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి శివాలయ కమిటీకి అభినందనలు



**ఇల్లందు, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ ఏక్త హౌస్ ఆఫీస్ నందు చెరువు కట్ట పెద్దమ్మ తల్లి మరియు శివాలయం గుడికి నూతనంగా ఎన్నుకోబడిన 24,21 ఏరియా ముదిరాజ్ కుల సంఘము అధ్యక్షులు గుళ్ళ మొగిలి. ఆలయ సెక్రెటరీ బండి వెంకటేశ్వర్లు. నూతన కమిటీని అభినందించిన ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గుడికి వచ్చే భక్తులకు సహకరిస్తూ ఆలయ అభివృద్ధికి కుల సంఘానికి తోడ్పడాలని అన్నారు. గతంలో నేను బోనాల పండుగ రోజు గుడి అభివృద్ధి కోసం అందరి సమక్షంలో మాట ఇవ్వడం జరిగిందని అది తప్పకుండా నెరవేరుస్తానని అన్నారు. ఈనెల 27న జరిగే అన్నదాన కార్యక్రమానికి తన వంతు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏక్తా హౌస్ టీం సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ వైస్ ఎంపీపీ



**ఇల్లందు, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** ఇల్లందు మండల ఇందిరానగర్ నివాసి సుధారాణి కుమార్తె పావని వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఇల్లందు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కాకటి భార్గవ్ మాజీ ఎంపీటీసీ పూణేం సురేందర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్ ఆదిత్య మంచాల సురేష్. తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేసిన బిఆర్ఎస్ నేతలు




**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలల్లో రాణిస్తూ తమ లక్ష్యాలను చేరుకోవాలని మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. ఓక్రిడ్జ్ స్కూలు విద్యార్థులు అర్జున్, రిత్విక్, దివ్యాన్ష్ లు మణికొండ గవర్నమెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడల ప్రాధాన్యత గురించి అవగాహన కల్పిస్తూ ఇక ముందు అందరూ కలసి కట్టుగా ఆడుకోవడానికి గాను క్రికెట్ కిట్, రాకెట్లు,ఫుట్ బాలులు, వాల్లి బాల్,చేస్ బోర్డు, కాయిన్లు తదితర క్రీడా సామగ్రిలతో పాటు ఒక సైకిల్ బహుకరించారు. ఈ మేరకు సీతారాం ధూళిపాళ్ళ మాట్లాడుతూ..విద్యార్థులు చేడు అలవాట్లకు దూరంగా ఉంటూ చక్కగా చదువుకుని తమ లక్ష్యాలను సాంధించి పాఠశాలకు తమ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టాలని అన్నారు. పాఠశాల ప్రధనోపాధ్యాయులు నిరంజన్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు చదువులలో మండల స్థాయిలోనే ముందంజలో ఉంటూ చదువులతో పాటు క్రీడలలో కూడ చురుకుగా పాల్గొంటూన్నారని అన్నారు. పలు క్రీడల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు మొదటి ద్వితీయ తృతీయ బహుమతులను కైవసం చేసుకున్నారని పాఠశాల పీఈటీ మాస్టర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, ముత్తంగి లక్ష్మయ్య, మాల్యాద్రి నాయుడు, అందె లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్, బుద్దోల్ బాబు, చారి, రాజేందర్, తది తరులు పాల్గొన్నారు.

## బీజేపీ పాలనలో విధ్వంసానికి గురవుతున్న విద్యారంగం

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది




**పెబ్బేరు, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** బీజెపి పాలనలో మరింత విధ్వంసానికి విద్యారంగం గురవుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పెబ్బేరు మండల మహాసభను మండల కేంద్రంలోని స్వర్ణ భారతి కళాశాలలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ ఫీజురీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని, విద్యరంగంపై ప్రభుత్వ శ్రద్ధ పెట్టాలని అన్నారు. విద్యాకమిషన్ ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలలో ఫీజులను పెంచాలని చేసిన నిర్ణయం పునారాలోచన చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం విద్యాఅభివృధికి రానున్న రాష్ట్ర బడ్జెట్లో మరిన్ని నిధులు కేటాయించి, సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశం, రాష్ట్రంలో అనేక సవాళ్లు విద్యారంగం ఏదుర్కోంటుందని తెలిపారు. కేంద్రం ఉన్నత విద్యలో తీసుకుని రావాలని అనుకుంటున్న యూజిసి మార్గదర్శకాలు తక్షణమే ఉపసంహరణ చేయాలి. ఇప్పటికే కేంద్ర బడ్జెట్ లో తక్కువ నిధులు కేటాయించి విద్య ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ కోసం బాటలు వేసింది. బిజెపి పాలనలో మరింత విధ్వంసానికి విద్యారంగం గురవుతుంది. బిజెపి విద్యావ్యతిరేక సంస్కరణలపై విద్యార్థులు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, కేశవర్ధన్, జ్యోతి, నవ్య, స్పందన, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు




**నారాయణపేట, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణపేట టౌన్ లోని శ్రీ సాయి స్కూల్, చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సును పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్, డిఫెన్స్ కౌన్సిల్ వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. ప్రజలకు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్ములనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రత, ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతాయి. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రజలకు వివిధ రకాలైనటువంటి విశ్వకర్మ యోజన కిసాన్ సమ్మాన్ యోజన, కిసాన్ సమృద్ధి యోజన పథకాలు ఉన్నాయని తమ తల్లితండ్రులకు తెలియజేయాజెసి వాటిని ఉపయోగించుకోవాలని వివిధ ప్రభుత్వ పథకాల గురించి తెలిపారు. మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) చట్టం తెలిపారు. అక్షరాస్యత, చట్టపరమైన అవగాహన ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్ల చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ రసీదులను జాగ్రత్తపరచుకొని, తమను తాను కాపాడుకోవాలని తెలిపారు.

## నోటరీ కార్యాలయాన్ని ప్రారంభించిన పన్నాల



**తూప్రాన్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** తూప్రాన్ పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద నూతనంగా గజం ఆనంద్ ఏర్పాటు చేసిన అడ్వకేట్ లాయర్, నోటరీ ఆఫీస్ ను శుక్రవారం సీనియర్ లాయర్ పన్నాల శ్రీహరి లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో జూనియర్ అడ్వకేట్ తీగల అభిషేక్ తో కలిసి గజం ఆనంద్ ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందిస్తున్నట్లు అడ్వకేట్ గజం ఆనంద్ తెలిపారు. తూప్రాన్ కు కోర్ట్ మంజూరి అయిన సంగతి అందరికి తెలిసిందే. ఈ క్రమంలో నేడు తూప్రాన్ పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని మండల ఆఫీస్ దగ్గర ఇప్పటికే చాలా ఏళ్ళ నుంచి సీనియర్ లాయర్ బొడ్డు శ్రీనివాస్ అడ్వకేట్ గా నోటరీ సేవలందిస్తున్న విషయం తెల్సిందే, అలాగే పోతరాజుపల్లి చౌరస్తాలో చాలా ఏళ్ళ నుంచి అడ్వకేట్ ఎం.అశోక్ లాయర్, నోటరీ సేవలందిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ ఆఫీస్ ఓపెనింగ్ తో ఈ ప్రాంత ప్రజలకు ముగ్గురు లాయర్లు ఉత్తమ సేవలు అందిస్తున్నట్లు ఇక్కడి ప్రజలకు తెలుసు. ఇంకా మున్ముందు అడ్వకేట్ ఆఫీస్ లు ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమంలో చిల్డ్రన్ స్కూల్ డైరెక్టర్ కడిమే వరప్రసాద్, కడీమే మోజీస్, ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎం.డి.అబ్దుల్ మజీద్, ఎం.డి.అన్వర్ హుసేన్, డాక్టర్.జానకిరామ్, వెంకటొల్ల శివకృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదరను అభినందించిన కాంగ్రెస్ నేతలు



**మౌలాలి, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** మాదిగ రిజర్వేషన్ వర్గీకరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపిన సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నర్సింహా ను శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గ 4వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాలగోని శ్రవణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయనను కలిసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాజకీయంలో ఎన్నో పదవులు చేసిన అయన దళితుల కోసం చేసిన కృషి మాత్రం ప్రత్యేకంగా చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దామోదర రాజా నర్సింహ కృషి మరువలేనిదన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితుల అభ్యున్నతి కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి, చట్టబద్ధత కల్పించిన ఘనత దామోదర రాజా నర్సింహా కే దక్కుతుందన్నారు. 2014లో తెలంగాణ సాధికారతకు ప్రధాన భూమిక పోషించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మాదిగ జాతి బిడ్డ అని అభివర్ణించారు. నేడు అనాదిగా ఎన్నో ఏండ్లుగా మాదిగలు ఏబీసీడీ వర్గీకరణ కోసం ఎంతో పోరాటం చేస్తున్నారు. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయి అమరులు అయినారు. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏబీసీడీ వర్గీకరణ సాధించడంలో ఎంతో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. యావత్ దళిత సమాజం తరుపున ముఖ్యంగా మాదిగ సమాజం ఏబీసీడీ వర్గీకరణ ఆమోదం పొందిన సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నర్సింహా ని కలిసి ధన్యవాదాలు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు వెంకట్, ఎండి హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సక్కర్ తో ట్రంక్ లైన్ క్లీనింగ్ పనులు



**ఉప్పల్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** ఉప్పల్ సర్కిల్ లో జరుగుతున్న ట్రంక్ లైన్ క్లీనింగ్ పనులను మెట్రో వాటర్ వర్క్స్ సిజిఎం సుజాత ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత రెడ్డి పరిశీలించారు. రామంతాపూర్ కాలనీల నుంచి ఉప్పల్ నల్ల చెరువు సమీపంలోని ఎస్టీపీకి వచ్చే ట్రంక్ లైనం ను క్లీనింగ్ చేయక పోవడంతో ఇక్కడి కాలనీవాసులకు శాపంగా మారింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ట్రంకు లైన్ క్లీనింగ్ కోసం రూ.8 కోట్ల నిధులను మంజూరు చేయించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ ట్రంకు లైన్లో సూపర్ సక్కర్ అనే మిషన్ తో క్లీన్ చేస్తున్నారు. వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి సూచన మేరకు సిజియం సుజాత శుక్రవారం ఉప్పల్ లో సర్కిల్లో జరుగుతున్న ట్రంక్ లైన్ క్లీనింగ్ పనులను కార్పొరేటర్ రజిత రెడ్డి,ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఉప్పల్ సర్కిల్ లో పనులు వేగంగా జరుగుతున్నాయని ఈ సందర్భంగా సుజాత తెలిపారు. ఇదే తరహాలో నగరంలో మిగతా ప్రాంతాల్లోనూ పనులను చేపట్టనున్నట్టుగా చెప్పారు. కార్యక్రమంలో జిఎం సంతోష్ కుమార్, డీజీఎం రజినీకాంత్ రెడ్డి, పాసాల లూకాస్, నాగేశ్వరరావు, సల్ల ప్రభాకర్ రెడ్డి, మధుబాబు, సందీప్, భాస్కర్, సురేందర్ రెడ్డి బ్రహ్మచారి, సుధాకర్, అశోక్ గౌడ్, నారాయణ, శేఖర్, మేస్త్రి శంకరయ్య, రమణారెడ్డి, విజయ్, అచ్చిరెడ్డి, యాదగిరి మీసాల రాములు పాల్గొన్నారు.

## కుంభమేళలో పవిత్ర స్నానం ఆచరించిన కాంగ్రెస్ నేతలు



**నిజాంపేట్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా మునుగేపల్లి గ్రామ వాసులు శుక్రవారం నాడు ఉత్తర ప్రదేశ్ ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్నటువంటి మహా కుంభమేళలో త్రివేణి సంగమం ఘాట్ వద్ద పవిత్ర స్నానం ఆచరించిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు జింకల వెంకటేశం మాట్లాడుతూ వివిధ దేశాల నుండి సాధువులు పారిశ్రామికవేత్తలు పుణ్యస్నానాలు చేయడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. గంగమ్మ తల్లి అందరిని చల్లగా చూడమ్మా పాడి పరిశ్రమ పుష్కలంగా వర్షాలు పడి పంట పొలాలు బాగా పండాలని వేడుకున్నారు. అలాగే భారతదేశంలో అనేక వనరులు ఉన్నాయని తెలిపారు. అలాగే యూపీ ప్రభుత్వం త్రివేణి సంగమం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం యోగి ఆదిత్యనాథ్ కు కృతజ్ఞతలని పేరుకొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జింకలపాడు న్యాలకంటి కంటి కిషన్ గంగాధర్ భూపాల్ సంగమేశ్వర్ కాశి భాను గౌడ్ సంగమేశ్వర్ నారాయణ నర్సింలు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన మున్సిపల్ కమిషనర్



**పెబ్బేరు, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** పెబ్బేరు మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అశోక్ రెడ్డి శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిని వనపర్తిలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెబ్బేరు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

## వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు



**వికారాబాద్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రొఫెసర్ రామచంద్రయ్య కవితా దంపతుల కుమారుడైన చంద్రాహాస్ వివాహం పావనితో నగరంలోని మియాపూర్ పరిధిలోని జెపి నగర్ లోని విశ్వనాధా గార్డెన్స్ లో వివాహ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రముఖులు, పుర ప్రముఖులు, తోటి డాక్టర్లు, ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## పాల బూత్ ను కూల్చేశారని పెట్రోల్ డబ్బాతో మహిళ నిరసన



**చిలుకానగర్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** ఉప్పల్ – చిలుకా నగర్ డివిజన్ కళ్యాణపురి పార్క్ దగ్గర గత 20 సంవత్సరాల నుండి నడుపుతున్న రాధిక అనే మహిళ పాల బూత్ ను జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేశారు. అన్యాయంగా షాపు కూల్చేసి తన పొట్ట కొట్టారని, తనకు న్యాయం చేయాలని పెట్రోల్ డబ్బా పట్టుకొని జీహెచ్ఎంసీ వాహనాల ముందు మహిళ బైఠాయించి నానా హంగామా సృష్టించింది.. తన జీవనోపాధి పోయిందని అధికారులను ఆగ్రహం వ్యక్తం చేస్తూ శాపనార్థాలు పెట్టింది. అయినా అధికారులు తమ పని పూర్తి చేశారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారులు మాట్లాడుతూ ఫుట్పాతులపై అక్రమంగా వ్యాపారం చేస్తున్న వాటిని తొలగిస్తున్నట్లు అందులో భాగంగా పాల బూత్ ను తొలగించినట్లు పేర్కొన్నారు.

## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

### హర్షం వ్యక్తం చేసిన కాలనీ వాసులు



**మల్లాపూర్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో డ్రైనేజీ సమస్యలతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులని గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనీల్ కుమార్ గతంలో ఉప్పల్ కాంగ్రెస్ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే, తక్షణమే జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించడంతో శుక్రవారం డివిజన్ లో ఇంజనీరింగ్ అధికారులు ఈ ఈ.నాగేందర్, డి.ఈ. రూప, ఏ.ఈ.స్రవంతి పర్యటించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ప్రత్యేక చొరవ చూపిన పరమేశ్వర్ రెడ్డి, నెమలి అనిల్ కుమార్, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధాని చిత్ర పటానికి పాలాభిషేకం

### బిజెపి మండల అధ్యక్షులు శంకర్




**మద్దూర్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఆదాయం పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడంపై సంతోషం వ్యక్త చేస్తూ నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో బిజెపి నాయకులు శుక్రవారం ఆంజనేయ స్వామి చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బిజెపి మండల అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ రైతులకు సొంత పూచికత్తుపై రూ.3 లక్షలు ఉంటే రూ.5 లక్షల వరకు రుణాలు పొందడంపై వర్షం వ్యక్తం చేస్తూ ఈ బడ్జెట్ సామాన్య మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో లబ్ధి చేకూర్చనుందని అన్నారు. మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు బడ్జెట్లోని అంశాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు డికె భరత్, ప్రధాన కార్యదర్శి తలారి సాయిలు, కోశాధికారి రాఘవేందర్ చారి, శక్తి కేంద్రం ఇంచార్జ్ సాయిలు, బూత్ అధ్యక్షులు మేకల శ్రీనివాస్, మల్లేష్, లాలు, బాలకృష్ణ, శ్రీనివాస్, మహేష్, నాయకులు కార్యకర్తలు మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణ, క్రమశిక్షణకు కరాటే దోహదం చేస్తుంది



**మహేశ్వరం, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** కరాటే ఆత్మరక్షణతో పాటు క్రమశిక్షణకు దోహదపడుతుందని, నేటితరం పిల్లలు తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరముందని కౌన్సిలర్ రవి నాయక్ అన్నారు. తుక్కుగూడ బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో ఇంటర్నేషనల్ బుడాఖాన్ బ్లాక్ బెల్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ రవి నాయక్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి హాజరై ప్రతిభను చాటిన శివ కి సర్టిఫికెట్, బెల్ట్ ను ప్రదానం చేశారు. అభినందించారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా వచ్చిన మార్పులతో శరీరానికి శ్రమ లేకపోవడంతో ఆరోగ్యపరంగా ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. రోజూ కొంత సమయం ఆటలతో పాటు ఆత్మరక్షణకు ఉపయోగపడే కరాటే శిక్షణకు కేటాయించాలని సూచించారు. బాలికలు తప్పకుండా కరాటే నేర్చుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బుడాఖాన్ కాడమీ ప్రెసిడెంట్ శ్రీ గణేష్ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట పొలాల డిజిటల్ సర్వే



**నిజాంపేట్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా కొత్తపల్లిలో పంట పొలాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి వరి మొక్కజొన్న జొన్న మిర్చి తదితర పంటలు రైతుల ద్వార సమాచారం తీసుకొని డిజిటల్ యాప్ లో డౌన్లోడ్ చేయడం జరిగింది. అనంతరం రైతులతో మాట్లాడుతూ యాసంగి వరి సాగు గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. అలాగే వరి పంటకు చిడ పీడల నుండి కాపాడుకోవాలి ముఖ్యంగా కాండం తొలిచే పురుగు ఉధృతంగా ఉందని నాణ్యమైన మందులు పిచికారి చేసి పంటలను కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రైతు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 28 వరకు ఆదర్శ పాఠశాల దరఖాస్తులకు గడువు

### పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్.తూర్పుంటి నరేష్ కుమార్



**పెబ్బేరు, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** పెబ్బేరు ఆదర్శ పాఠశాలలోని 2025-26 విద్యా సం.గాను ప్రవేశాలకు ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 28 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని పెబ్బేరు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ తూర్పుంటి నరేష్ కుమార్ తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లతో పాటు 7,8,9,10 తరగతుల్లో ఖాళీ ఉన్న సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన సీఎం సోదరుడు



**మద్దూర్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** ఉమ్మడి మద్దూరు మండలంలో కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి పర్యటించారు. ముందుగా మద్దూర్ మండలంలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ మొత్తం 108 చెక్కులను సీఎం సోదరుడు పంపిణీ చేశారు. అనంతరం కొత్తపల్లి మండలంలోని లబ్ధిదారులకు 62 చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొడంగల్ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని ఉన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రజలందరూ సహకరించాలని కోరారు. రైతు భరోసా నిధులు ఇప్పటికే కొంతమంది రైతుల ఖాతాలో వేయడం జరిగిందని గుర్తు చేశారు. మరి కొన్ని రోజుల్లో ప్రతి రైతుకు రైతు భరోసా నిధులు తమ ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం ఎమ్మార్వో గా ఎండి వకీల్



**ధర్మపురి, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** ధర్మారం మండలం తహసిల్దార్ గా ఎండి.వకీల్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గత రెండు రోజుల క్రితం జరిగిన బదిలీలలో ఇక్కడ పనిచేస్తున్న మహమ్మద్ ఆరిఫోద్దీన్ పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కు బదిలీ కాగా, కాల్వ శ్రీరాంపూర్ లో పనిచేస్తున్న వకిల్ ను ధర్మారం తాహసిల్దార్ గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేసిన విషయం విధితమే. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ ఎండి వకీల్ కు డిప్యూటీ తాహసిల్దార్ ఉదయ్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు వరలక్ష్మి నవీన్ రావ్, సీనియర్ అసిస్టెంట్ స్వప్నతో పాటు సిబ్బంది పుష్పగుచ్ఛమిచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పొరేట్, రియల్ ఎస్టేట్ వ్యక్తులను ఓడించాలి

- సమస్యల పరిష్కారం, ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంపొందించడమే లక్ష్యం
- ఎమ్మెల్సీ అభ్యర్థి కూర రాఘోత్తం రెడ్డి




**నిజాంపేట్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి కూర రాఘోత్తం రెడ్డి ఎస్ టి యు టీఎస్ జేఎల్ అసోసియేషన్ రెసిడెన్షియల్ తదితర 32 ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో బరిలోకి దిగిన కూర రఘోత్తం రెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచార పర్యటనలో భాగంగా ఎస్టియు భవన్ సంగారెడ్డి నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 38 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ స్కూల్ అసిస్టెంట్ గా, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా, మండల విద్యాధికారిగా, జిల్లా నోడల్ ఆఫీసర్ గా ప్రభుత్వ పాఠశాలలో చదివే బడుగు బలహీన, మైనారిటీ వర్గాల పిల్లలకు సేవలందిస్తూ ఉపాధ్యాయ సంఘంలో సామాన్య కార్యకర్త నుండి మండల స్థాయి, జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి నాయకులుగా ఉపాధ్యాయ సంక్షేమం, విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేస్తూ, విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన నాయకులుగా, విలువలకు,నిజాయితీకి నిబద్ధతకు కట్టుబడి పని చేశానని అన్నారు. ఆ సేవలకు గాను మీరు నన్ను గడిచిన ఆరు సంవత్సరాల కాలానికి శాసనమండలి ఎన్నుకున్న పదవి కాలంలో అనేక సమస్యలు పరిష్కారానికి కృషి చేశానని అందులో ప్రధానంగా ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ బదిలీలను దగ్గరుండి ప్రభుత్వాన్ని ఒప్పించి ఇప్పించడం, 317 జీవోలో అనేక తప్పులు ఉన్నాయి. ఇది బాగోలేదని చెప్పి నేను అన్నప్పుడు కొన్ని సంఘాల నాయకులు ఒప్పుకొని అనేక మంది ఉపాధ్యాయులకు నష్టం కలిగించారని బాధపడ్డారు. అలాగే మరొకమారు ఈ నెల 27 న జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును కూర రఘోత్తంరెడ్డి పేరుకు ఎదురుగా మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను అభ్యర్థించారు. తనను గెలిపిస్తే విద్యారంగ సంక్షేమమే లక్ష్యమని, ఎమ్మెల్సీగా గెలిపిస్తే నిరంతరం ఉపాధ్యాయుల వైపు నిలబడి విద్యారంగ సంక్షేమానికి పాటు పడతానని ఉపాధ్యాయ ఉద్యమాలకు బాసటగా నిలిచి రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. కార్పొరేట్, రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థల యజమానులు ధన బలంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోవాలని చూస్తున్నారని, ధన రాజకీయాలను ఓడించి ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. పాఠశాలలతో సంబంధం లేని వ్యక్తులను నిలిపిస్తే ఉపాధ్యాయుల విలువలు దిగజారుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు ఉపాధ్యాయుడి ఆత్మ గౌరవానికి ప్రతీకాగా నిలవాలని కోరారు. ఇంతకు ముందు తెల్లవారుజామున సంగారెడ్డి లోని ప్రభుత్వ తార డిగ్రీ కాలేజ్ ,కలెక్టరేట్ వెనుక అంబేద్కర్ పార్కులను సందర్శించి వాకర్స్, ఉపాధ్యాయులను ఆప్యాయంగా పలకరించి వారి ఆశీర్వాదాలు కోరగా ఉపాధ్యాయుల నుండి అనుహ్యమైన స్పందన రావడం జరిగిందని కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సాబేర్ అలి శ్రీనివాస్ రాథోడ్ లు అన్నారు. అలాగే జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఈ ఎన్నికలలో పాల్గొనే అవకాశం కేవలం మేధావులకు మాత్రమే ఉందని దానిని సద్వినియోగం చేసుకుంటూ కూర రఘోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఎస్ టి యు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సాబేర్ అలి,శ్రీనివాస్ రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ కుమార్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణకుమార్, నిజాంపేట మండలం అధ్యక్షులు విజయకుమార్, పటాన్చెరు మండల అధ్యక్షులు సుందర్ రావు, సదాశివపేట మండల అధ్యక్షులు నరసింహారాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అల్లం ప్రతాపరెడ్డి, గెజిటెడ్ హెడ్మాస్టర్ సురేష్, యాదవ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సత్యనారాయణ, స్వతంత్రం, కిషన్, రాజ్ కుమార్, సుమన్ లత, లలితాంబిక, ఖయ్యూం, ఎన్కేశాలి, సమీ, జీవన్ రాథోడ్, బషీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి మంత్రి చేయూత

### లక్ష ఆర్థిక సాయం అందించిన మంత్రి కోమటి రెడ్డి




**మోత్కూర్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** మోత్కూర్ పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు కుటుంబానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేయూతనిచ్చి అండగా నిలిచారు. యూత్ కాంగ్రెస్ యాదాద్రి జిల్లా మాజీ కార్యదర్శి కారుపోతుల వెంకన్న గౌడ్ తండ్రి యాకయ్య ఇటీవల మృతి చెందారు.మంత్రి వెంకట్ రెడ్డి శుక్రవారం వెంకట్ ను ఫోన్ లో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని,తాను అన్ని విధాల అండగా ఉంటానని,త్వరలో వచ్చి కలుస్తానన్నారు. డీసీసీ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మంత్రి వెంకట్ రెడ్డి పంపిన రూ.లక్ష ఆర్థిక సాయాన్ని వెంకట్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త ఎగమాటి రాంరెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు యాకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పైళ్ల నర్సిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఎండి.సమీర్, తండ సత్తయ్య, జినుకల కనకయ్య,కేమిడి సైదులు, మెంట నగేష్,ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు మెంట సురేష్, బుషిపాక రమేష్, కొణతం నరేందర్ రెడ్డి, ఎరసానిపల్లి సందీప్, గొలుసుల శ్రీశైలం, ఆలకుంట్ల శ్రీను,నిమ్మల రమేష్,బద్దిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డిని వారి నివాసంలో రాష్ట్ర స్పోర్ట్స్ కార్పొరేషన్ ఛైర్మెన్ కొత్తకాపు శివసేనా రెడ్డి పరామర్శించి ఆయన తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

-బాలాపూర్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):

## క్రమ శిక్షణతోనే విజయం చేకూరుతుంది

### ఘనంగా కృష్ణా జిల్లా సెకండరీ పాఠశాలల సెంట్రల్ జోన్ క్రీడలు



**గన్నవరం, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** ఈ నెల 4 వ తేదీ నుండి 6 వ తేదీ వరకు గోగినేనిపాలెం ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరిగిన కృష్ణా జిల్లా సెకండరీ పాఠశాలల సెంట్రల్ జోన్ క్రీడలలో సత్తా చాటిన గన్నవరం ఉన్నత పాఠశాల విద్యార్థులను శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. కాగా గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల సీనియర్ ఖో-ఖో బాలుర జట్టు ద్వితీయ స్థానం, జూనియర్ కబడ్డీ బాలుర జట్టు ద్వితీయ స్థానం సాధించి కప్ కైవసం చేసుకుని వ్యక్తిగత పతకాలను అందుకున్నారు. అలాగే పాఠశాల 9వ తరగతి విద్యార్థి ఆర్.తేజేష్ 800 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, 3 కిలోమీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆంధ్ర ఖో-ఖో సంఘం మాజీ కార్యదర్శి టి యస్.ఆర్.కే.ప్రసాద్ విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమ శిక్షణతో సాధన చేసి భవిష్యత్ లో ఉత్తమ క్రీడాకారులుగా రాణించాలని ఆయన సూచించారు. క్రీడా రంగానికి తన వంతు సహకారం అందిస్తామన్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహిస్తున్న జిల్లా అధికారి యస్. కే.షాహిద్ బాబు, వార్డెన్ ప్రకాష్ లను అయన అభినందించారు. అలాగే ప్రతిభ గల క్రీడాకారులను తీర్చి దిద్దుతున్న పాఠశాల వ్యాయామ విద్య సహాయకులు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్ లను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రధాన ఉపాధ్యాయురాలు మోహిని కృష్ణ కుమారి, నాగరాజు, మీరా సాహెబ్, ప్రకాష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల హాస్టల్ ను సందర్శించిన ప్రత్యేక అధికారి




**ధర్మపురి, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** ధర్మారం మండల కేంద్రంలోని మినిగురుకులం హాస్టల్ ను మండల ప్రత్యేక అధికారి వీరబుచ్చయ్య సందర్శించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి,నూతనంగా మంజురైన డార్మీటరీ హాల్ నిర్మాణం పనులను పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లు,మాడల్ హౌస్ నిర్మాణ పనులు పరిశీలించి, పంచాయతీ కార్యదర్శి లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు,టాక్స్ కలెక్షన్, మంచినీటి సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ రమేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రణవ్, పిఆర్ ఏఈ రాజశేఖర్ పాల్గొన్నారు.

# రైతు రుణాలను సద్వినియోగ పరచుకోండి

### రైతుల పాలిట ఉత్తమ సేవలందిస్తున్న మేనేజర్

**తూప్రాన్, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** తూప్రాన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ గా జీ.రామేశ్వర్ రెడ్డి గత ఆరు నెలల క్రితం అంటే 2024 ఆగస్టు 2వ, తేదిన బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి బ్యాంక్ లో సరికొత్త రికార్డు సృష్టించి రైతుల దగ్గరికి మేనేజర్ వెళ్లి మెరుగైన వ్యవసాయం కోసం, అధిక దిగుబడి కోసం పెట్టుబడి కోసం రుణం తీసుకుని ఆర్థికంగా పురోగతి సాధించాలని రైతులను చైతన్య పరుస్తూ ఊరూరా, ఇంటింటికీ తిరిగి బ్యాంక్ ఖాతాదారులు నా బంధువులే, బ్యాంక్ వినియోగదారులందరు మా కుటుంబ సభ్యులే అని వినూత్నంగా పరిచయాలు పెంచుకుంటున్నాడు. గతంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు వెళ్లాలంటే గంటల తరబడి క్యూలో నిలబడి స్పృహ తప్పి కింద పడిపోయిన సంఘటనలు కోకొల్లలు. నేడు రండి అన్నింటికీ నేనున్నా అంటూ కొత్త మేనేజర్ సరికొత్త అధ్యాయంకు తెర లేపాడు. బ్యాంక్ ఉందే మీకోసం అంటూ పాతవి క్లోజ్ చేసి కొత్త రుణాలు ఇవ్వడంతో తిరిగి ప్రతినిత్యం కలకల లాడుతుంది. కావాలంటే మీరు వచ్చి పరిక్షించుకోండి అంటూ సవాల్ విసురుతున్నారు. దీనితో పాత కస్టమర్లను సైతం ఆహ్వానించడంతో అందరూ ఇక్కడి మార్పు గురించి తెల్సుకుని రావడం మొదలు పెట్టారు. రుణమాఫీ పోగా మిగితా డబ్బులు చెల్లించి అధిక రుణం తీసుకుని బాగుపడాలని రైతులకు హితబోధ చేస్తున్నాడు. రుణం కోసం వచ్చిన రైతుల పాలిట ఉత్తమ సేవలందిస్తు ప్రతి ఒక్కరినీ పేరుపెట్టి పిలిచి మరీ అక్కున చేర్చుకుని వారి బాగోగులు అడిగి తెలుసు కుంటున్నారు. సిబిల్ స్కోర్ ఉండి జీ.ఎస్.టి ఉన్న వ్యాపారులకు తక్షణ రుణ సదుపాయం అందజేయడానికి కావల్సిన డాక్యుమెంట్లు, లీగల్ ఒపినియన్, వాల్యుయేషన్ చేయించి 10 లక్షల నుండీ కోటి రూపాయల వరకు రుణ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. గతంలో కాకుండా ఎవరికి అప్పు డబ్బులు కావాలన్న నేరుగా తనను కల్వవచ్చని సూచించారు. బ్యాంక్ లో గత కొంత కాలంగా సిబ్బంది పనితీరు మెరుగుపడుతుందనీ పేర్కొన్నారు. బ్యాంక్ ఖాతాదారులు ఇకపై ఏ పని పై వచ్చిన ఆలస్యం జరుగకుండా త్వరితగతిన పనులు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తూప్రాన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇక వినియోగదారులకు అంకితం చేసి జవాబుదారీతనం పెంమని రిసివింగ్ పద్ధతి లో చాలా మార్పులు చేసి ఉత్తమ సేవలు అందిస్తున్నట్లు తెలిపరు. 4ఎకరాల పైన వ్యవసాయ భూమి ఉన్న రైతులకు ఎకరాకు 2లక్షల రుణ సదుపాయం ఇస్తున్నట్లు తెలిపారు. తమ బ్యాంక్ ద్వార 5లక్షల నుండీ 50కోట్ల వరకు మార్టిగేజ్ కింద ఆరు నెలల కు ఒకసారి, యాడాధికి ఒకసారి మిత్తీ కట్టే వెసులుబాటు ఉంటుంది అని తెలిపరు. కిసాన్ సమృద్ధి యోజన కే.ఎస్.అర్ ద్వార వ్యవసాయ నగదు క్రెడిట్ కనీసం 5లక్ష్లు, గరిష్ఠం 50 కోట్లు ఉంటుందని ఆయన అన్నారు. ఏదైనా పంట కు ఎండ్ టూ ఎండ్ వ్యసాయం యొక్క వాస్తవిక వ్యయంపై రుణ పరిమాణం ఆధారపడి ఉంటుంది అని అన్నారు. రుణం మంజూరు చేయబడిన పంటల కోతమరియు మార్కెటింగ్ వ్యవధి ప్రకారం తిరిగి చెల్లింపు వ్యవది నిర్ణయించబ్డుతుందని తెలిపారు. కొలెటరల్ స్థిరాస్తి వ్యసాయ భూమి తనఖా రూపంలొ సర్ఫెస్ నిబంధనలకు అనుగుణంగా ఉన్న సెక్యూరిటీ, ఇతర ఆమోదయోగ్యమైన లిక్విడ్ సెక్యూరిటీ రూపంలో కోలేటరాల్ సెక్యూరిటీ ఇవ్వాల్సి ఉంటుంది అని తెలిపారు. భారత ిపోయిన సంఘటనలు కోకొల్లలు. నేడు రండి అన్నింటికీ నేనున్నా అంటూ కొత్త మేనేజర్ సరికొత్త అధ్యాయంకు తెర లేపాడు. బ్యాంక్ ఉందే మీకోసం అంటూ పాతవి క్లోజ్ చేసి కొత్త రుణాలు ఇవ్వడంతో తిరిగి ప్రతినిత్యం కలకల లాడుతుంది. కావాలంటే మీరు వచ్చి పరిక్షించుకోండి అంటూ సవాల్ విసురుతున్నారు. దీనితో పాత కస్టమర్లను సైతం ఆహ్వానించడంతో అందరూ ఇక్కడి మార్పు గురించి తెల్సుకుని రావడం మొదలు పెట్టారు. రుణమాఫీ పోగా మిగితా డబ్బులు చెల్లించి అధిక రుణం తీసుకుని బాగుపడాలని రైతులకు హితబోధ చేస్తున్నాడు. రుణం కోసం వచ్చిన రైతుల పాలిట ఉత్తమ సేవలందిస్తు ప్రతి ఒక్కరినీ పేరుపెట్టి పిలిచి మరీ అక్కున చేర్చుకుని వారి బాగోగులు అడిగి తెలుసు కుంటున్నారు. సిబిల్ స్కోర్ ఉండి జీ.ఎస్.టి ఉన్న వ్యాపారులకు తక్షణ రుణ సదుపాయం అందజేయడానికి కావల్సిన డాక్యుమెంట్లు, లీగల్ ఒపినియన్, వాల్యుయేషన్ చేయించి 10 లక్షల నుండీ కోటి రూపాయల వరకు రుణ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. గతంలో కాకుండా ఎవరికి అప్పు డబ్బులు కావాలన్న నేరుగా తనను కల్వవచ్చని సూచించారు. బ్యాంక్ లో గత కొంత కాలంగా సిబ్బంది పనితీరు మెరుగుపడుతుందనీ పేర్కొన్నారు. బ్యాంక్ ఖాతాదారులు ఇకపై ఏ పని పై వచ్చిన ఆలస్యం జరుగకుండా త్వరితగతిన పనులు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తూప్రాన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇక వినియోగదారులకు అంకితం చేసి జవాబుదారీతనం పెంచామని రిసివింగ్ పద్ధతిలో చాలా మార్పులు చేసి ఉత్తమ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. 4 ఎకరాల పైన వ్యవసాయ భూమి ఉన్న రైతులకు ఎకరాకు 2లక్షల రుణ సదుపాయం ఇస్తున్నట్లు



తెలిపారు. తమ బ్యాంక్ ద్వార 5లక్షల నుండీ 50కోట్ల వరకు మార్టిగేజ్ కింద ఆరు నెలలు కు ఒకసారి, ఏడాదికి ఒకసారి మిత్తీ కట్టే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. కిసాన్ సమృద్ధి యోజన కే.ఎస్.అర్ ద్వార వ్యవసాయ నగదు క్రెడిట్ కనీసం 5లక్షలు, గరిష్ఠం 50 కోట్లు ఉంటుందని ఆయన అన్నారు. ఏదైనా పంటకు ఎండ్ టూ ఎండ్ వ్యవసాయం వాస్తవిక వ్యయంపై రుణ పరిమాణం ఆధారపడి ఉంటుంది అని అన్నారు. రుణం మంజూరు చేయబడిన పంటల కోత, మార్కెటింగ్ వ్యవధి ప్రకారం తిరిగి చెల్లింపు వ్యవది నిర్ణయించబ్డుతుందని తెలిపారు. కొలెటరల్ స్థిరాస్తి వ్యవసాయ భూమి తనఖా రూపంలో సర్ఫెస్ నిబంధనలకు అనుగుణంగా ఉన్న సెక్యూరిటీ, ఇతర ఆమోదయోగ్యమైన లిక్విడ్ సెక్యూరిటీ రూపంలో కోలేటరల్ సెక్యూరిటీ ఇవ్వాల్సి ఉంటుంది అని తెలిపారు. భారత ప్రభుత్వం చొరవ, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన భారతదేశంలోని రైతుల జీవితాన్ని మెరుగుపరిచేందుకు పనిచేస్తుందన్నారు. ఈ పథకం కింద రైతులకు కనీస ఆదాయ మద్దతుగా సంవత్సరానికి రూ. ఆరు వేలు లభిస్తుంది. వ్యవసాయ భూమి ఉన్న అన్ని భూస్వామ్య రైతు కుటుంబాలకు పిఎం-కిసాన్ ద్వారా ఆదాయ మద్దతు ఇవ్వబడుతుందన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధియోజన కోసం అర్హత ప్రమాణాలు, ఈ కార్యక్రమం కింద అన్ని భూయజమాని రైతు కుటుంబాలు రివార్డులు పొందడానికి అర్హులు అని తెలిపారు. పథకం ప్రమాణాల ప్రకారం, భూమి యజమాని రైతు కుటుంబం అంటే సంబంధిత భూ రికార్డుల ప్రకారం సాగు భూమిని కలిగి ఉన్న భర్త, భార్య మైనర్ పిల్లలు ఉన్న కుటుంబం అని అన్నారు. ప్రస్తుత భూ యాజమాన్య నిర్మాణాన్ని ఉపయోగించి లబ్ధిదారులను నిర్ణయిస్తామన్నారు. ఏది ఏమైనప్పటికీ తూప్రాన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవసాయ, కమర్షియల్ బ్యాంక్ లో తన రాకతో మార్పు మొదలైందని చెపుతూ రుణం అవసరం ఉన్న ప్రతి ఒక్కరూ సందర్శించి బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోని సహకరించాలని కోరారు. వ్యవసాయ రుణం, కమర్షియల్ లోన్, కార్ లోన్, హౌజింగ్ లోన్ మీ మీ అవసరాలకు అనుగుణంగా త్వరితగతిన రుణ సదుపాయం అందించడానికి మేము సిద్ధంగా ఉన్నాము, మరి మీరు రుణం పొందడానికి సిద్ధం కండని తూప్రాన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ జీ.రామేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. రుణం పొందడానికి సిద్ధం కండని తూప్రాన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ జీ.రామేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఈ నెల 9న ఉద్యమ జేఏసీ మహిళలకు శిక్షణ



**భువనగిరి, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 9న మేడిపల్లిలో ఉద్యమ మహిళలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా జేఏసీ మహిళా అధ్యక్షురాలు చేర్యాల సుగుణమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తానా, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ ఆకునూరి మురళి, కళాకారుల చైర్ పర్సన్ వెన్నెల ముఖ్య అతిథులుగా వస్తున్నందున మహిళలు అధిక సంఖ్యలో వచ్చి శిక్షణ తరగతులకు హాజరు కాగలరని ఆమె పిలుపునిచ్చారు.

# మహిళలతో ముఖా ముఖి నిర్వహించిన పులివర్తి సుధా రెడ్డి



**చంద్రగిరి, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం గాదంకి, శంఖంపల్లి, నేంద్రగుంట పంచాయతీల మహిళలతో ముఖా ముఖి కార్యక్రమం టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి, స్థానిక మహిళ నాయకురాళ్ళ సమక్షంలో శుక్రవారం నిర్వహించారు. ముందుగా పులివర్తి సుధా రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం నేతలు శ్యాలువా కప్పి సన్మానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు మాసాలలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సొంత మండలం, పాకాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేశారు. పంచాయతీల లోని సమస్యలను మహిళలను అడిగి తెలుసుకొని, తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. యుద్ధ ప్రాతిపదికన పరిష్కారమయ్యే సమస్యలను ఎమ్మెల్యే పులివర్తి నాని, అధికారులు దృష్టికి తీసుకెళ్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. మహిళలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా పరిశ్రమలు తీసుకొస్తామని పేర్కొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం







**చంద్రగిరి. ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ కె.బేబీస్వర్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాకాల సిఐ ఎం.సుదర్శన్ ప్రసాద్,రిటైర్డ్ ప్రిన్సిపాల్ వెంకటరత్నం నాయుడు విచ్చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో ఎలా మెలగాలో హిత బోధ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ హెడ్ మాస్టర్ జయచంద్ర,ఆర్.వి.ప్రసాద్ పాల్గొని విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు.ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై చర్యలు



**చంద్రగిరి, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపైన కఠినమైన చర్యలు తప్పవని శుక్రవారం పాకాల డి.ఎస్.పి బి.ప్రసాద్ హెచ్చరించారు. ఈ సందర్భంగా డిఎస్పి బి.ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పాకాల రామకృష్ణ డీలక్స్ థియేటర్ సమీపంలోని ప్రదేశంలో,పరిసర ప్రాంతాలలో పాకాల సి.ఐఎం.సుదర్శన్ ప్రసాద్,ఎస్.ఐ యం.ఎన్.సంజీవ రాయుడు, సిబ్బందితో కలిసి వెళ్లి,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని బ్యానర్ ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కొంతమంది ఆకతాయి మద్యం సేవిస్తూ అగాంతక చర్యలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో పాకాల పంచాయతీ సిబ్బందితో, జెసిపితో కలిసి కంపచెట్లను, ముళ్ళపొదలను శుభ్రం చేసి అక్కడ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి హెచ్చరికలను జారీ చేశామని తెలియజేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని ఉపేక్షించేది లేదు, వారిపైన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాకాల స్టేషన్ సిబ్బంది,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా షాద్ నగర్ టూ వీలర్ మెకానిక్స్ 15 వ వార్షికోత్సవం

- కార్మికులకు అండగా, ఏ అవసరం ఉన్నా తోడుగా ఉంటాను
- ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి




**షాద్ నగర్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** షాద్ నగర్ డివిజన్ టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ ఏర్పడి 15 సంవత్సరాలు పూర్తి అవుతున్న నేపథ్యంలో షాద్ నగర్ మున్సిపల్ పరిదిలో గల ఎంపీ శేషయ్య నగర్ కమ్యూనిటీ హాల్ లో ఘనంగా 15 వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్, కొత్తూర్, నందిగామ, కేశంపేట, చౌదరీ గూడెం, కొందుర్గ్ మండలాల మెకానిక్ లు, అదేవిధంగా మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్, రాజాపూర్ మండలాల పరిధిలోని మెకానిక్ లు అధిక సంఖ్యలో హాజరైనారు. అంతే కాకుండా హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్ గిరి, రంగారెడ్డి (హెచ్ ఎం ఆర్) టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ రెండు సంవత్సరాల సందర్భంగా ఆ సంఘాల నాయకులు కూడ ఇక్కడే హాజరై ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. ముందుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం జరిగిన సభకు డివిజన్ అధ్యక్షులు సుధాకర్ గౌడ్ సభ కు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్, (హెచ్ ఎం ఆర్) అధ్యక్షులు అశోక్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ షాద్ నగర్ డివిజన్ లో టూ వీలర్ మెకానిక్స్ సంక్షేమమే ధ్యేయంగా 2010 వ సంవత్సరంలో టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ ను ఏర్పాటు చేసుకొని, నిర్విరామంగా 15 సంవత్సరాలుగా కార్మిక సంక్షేమమే ద్యేయంగా పనిచేస్తూ నేడు 15 వ వార్షికోత్సవం నిర్వహించు కోవడం చాల సంతోషంగా ఉందని, ఉమ్మడి రాష్ట్రం లోనే మొదటి సంఘంగా, తెలంగాణాలో నిర్విరామంగా కొనసాగుతున్న సంఘంగా మనం ఉండడం గర్వకారణం అన్నారు. మన సంఘాన్ని ఆదర్శంగా రాష్ట్రంలో అనేక చోట్ల సంఘాలు ఏర్పాటు చేసుకున్నారని, 2023 లో హైదరాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాలో ఉన్న సంఘాలను కలుపుకొని గా కొనసాగుతూ, రానున్న కాలంలో రాష్ట్రంలో ఉన్న మెకానిక్ లను అందరినీ ఒక తాటిమీదకు తీసుక రావడానికి అందరం ఐక్యతతో కృషి చేసి రాష్ట్ర సంఘం ఏర్పాటులో భాగస్వామ్యం కావాలని, ఈ ఏర్పాటులో అన్నీ విధాలుగా సహకారం అందిస్తానని అన్నారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు ఎలాంటి అవసరం ఉన్నా, ఇబ్బందులు ఉన్నా వెన్నంటి ఉంటానని ఏ అవసరం ఉన్నా మీకు తోడుగా ఉంటానన్నారు. కార్మిక సంక్షేమమే ద్యేయంగా స్వచ్ఛందంగా పనిచేస్తూ, సమాజంలో ఏ సమస్య ఉన్నా ఒకేఒక ప్రశ్నించే గొంతుక సామాజిక వేత్త పినపాక ప్రభాకర్ అన్నారు. శుక్రవారం టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ 15 వ వార్షికోత్సవం ఇంత ఘనంగా నిర్వహించుకోవడం సంతోషించదగ్గ అంశం అన్నారు. హైదరాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, రంగారెడ్డి సంఘాల అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ షాద్ నగర్ మెకానిక్స్ అసోసియేషన్ 15వ వార్షికోత్సవంలో పాల్గొనటం ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమంలో (హెచ్ ఎం ఆర్ రెండవ) ఫార్మేషన్ డే ఇక్కడే జరుపుకోవడం, అందరితో సంతోషంగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రభాకర్ అన్న అన్నట్లు తప్పకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మెకానిక్ లను ఐక్య పరచి రాష్ట్ర సంఘం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ముఖ్య అతిధులను సత్కరించారు. ఈ సంఘంలో గత 15 సంవత్సరాలుగా అధ్యక్షులుగా సేవలందించిన మల్కయగారి గోవర్దన్ రెడ్డి, కుమార్, భాస్కర్, సుధాకర్ గౌడ్ లను పినపాక ప్రభాకర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, కోశాదికారి రాజేష్, నాయకులు గోవర్దన్ రెడ్డి, కుమార్, అశోక్ రెడ్డి, శ్రీను, సత్యం, వహీద్, హెచ్ ఎం ఆర్ నాయకులు అశోక్ కుమార్ మరియు షాద్ నగర్ డివిజన్ మెకానిక్ లతో పాటు 32 సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# దళితుల వర్గీకరణ శుభ పరిణామం

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం కేంద్రంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన పాలాభిషేకం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విప్ అడ్లూరి మాట్లాడుతూ ఎస్సీల ముప్పై ఏళ్ల ఆకాంక్ష వర్గీకరణ అసెంబ్లిలో ఆమోదించి ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి, మంత్రులకు పాలాభిషేకం చేయడం దళిత వర్గానికి చెందిన వాడిగా చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయలేదన్నారు.మా నాయకుడు జడ్జిమెంట్ వచ్చిన వెంటనే అసెంబ్లీలో ఆమోదించారని కొనియాడారు.ముఖ్యమంత్రి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఉండాలని కమిటీని నియమించి కమిటీ ద్వారా ప్రజల అభిప్రాయాన్ని సేకరించి కులగణన చేయడం జరిగిందన్నారు. మాజీ జస్టిస్ ఏకసభ్య సభ్య కమిటీ చైర్మన్ గా షబీబ్ ముక్తల్ ని నియమించి వారి నివేదిక ద్వారా అసెంబ్లీలో చర్చించడం జరిగిందన్నారు.ఇప్పటివరకు ఏ ప్రభుత్వం బీసీ కుల గణన చేయలేదు.అది మా ప్రభుత్వమే చేసింది.ఎస్సీ వర్గీకరణ బిసి కుల గణన అసెంబ్లీ చర్చలో నేను ఉండడం నా అదృష్టంగా భావిస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మందకృష్ణ మాదిగ ఉద్యమాన్ని అణిచివేసిందనీ అంతేకాకుండా మందకృష్ణ మాదిగ ను జైలుకు పంపించిన సందర్భం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రూప్ల నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,బ్లాక్ టు అధ్యక్షులు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొడారి అంజయ్య,మాజీ ఏఎంసీ చైర్మన్ కొత్త నరసింహులు, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొల్లి స్వామి, ఏం సి డైరెక్టర్లు కాంపల్లి రాజేశం, గంధం మహిపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవి జనార్ధన్, ఏదుల్ల అంజయ్య,దళిత నాయకులు కాంపల్లి చంద్రశేఖర్, దళిత సంఘాల నాయకులు,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదింటి పెళ్లికి పిఎన్ఆర్ ఫౌండేషన్ సాయం



**వలిగొండ, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం టేకుల సోమారం గ్రామానికి చెందిన చేగూరి శ్యామల కూతురు వివాహానికి పిఎన్ఆర్ ఫౌండేషన్ అధినేత పనుమట్టి మమత నరేందర్ రెడ్డి సహకారంతో 25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమములో మాజి ఎంపీటీసీ చేగూరి బారతమ్మ గోపాల్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చేగూరి జంగయ్య, పి ఎన్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు రాజమల్లు, చేగూరి నరసింహ, చెగూరి శంకర్, జహంగీర్, చేగూరి పెంటయ్య, చేగూరి యాదయ్య, పాల్గొనడం జరిగింది.

# ఆర్యవైశ్యులకు రుణాలు అందించి ఆదుకోవాలి

- మంత్రి సవితను కోరిన ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు



**జగ్గంపేట, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** ప్రభుత్వం అందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలతో పాటు అర్హులైన ఆర్యవైశ్య కుటుంబాలకు రుణాలు అందజేయాలని జౌళి శాఖమంత్రి ఎస్.సవితకు వినతి పత్రం అందజేసి మంత్రిని ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిండి రాకేష్ తో కలిసి రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలతోపాటు ఆర్యవైశ్యులు అర్హులందరికీ అందజేయాలని, గడువులోగా యూనిట్లు గ్రాంట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని జౌళి శాఖమంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు, ఆర్యవైశ్య సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడవును ఈ నెల 12 వ తేదీన వరకూ పెంచుతున్నట్లు వెల్లడించారు. గురువారం విజయవాడ నగరం గొల్లపూడిలో ఉన్న బీసీ భవన్ లో రాష్ట్రంలో వివిధ బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లతో రుణాలు-సద్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులను గుర్తించి అన్ని రంగాల్లో వారికి అవకాశం కల్పిస్తూ అన్ని విధాల ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మంత్రి లోకేష్ కి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్ సత్యనారాయణ, జిఎం భీమశంకర్, మేనేజింగ్ డైరెక్టర్ మహేశ్వర్ రెడ్డి, ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు డైరెక్టర్లు పాల్గొన్నారు.


# ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు పై ఫోకస్

## ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు




**ఉప్పల్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** ఉప్పల్ సర్కిల్ పరిధిలో ఫుట్ పాత్ ఆక్రమణలపై అధికారులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. అందుకుగాను అవసరమైన కార్యక్రమాలు నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో చిరు వ్యాపారులు, స్ట్రీట్ వండర్స్ ఫుట్ పాత్ లను ఆ క్రమించుకొని వ్యాపారాలు కొనసాగించడం వల్ల పాదాచారులకు, ప్రజలకు ఇబ్బందులు కలుగుతూ ట్రాఫిక్ కు అవాంతరాలు ఏర్పడుతున్నాయి. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, అధికారులు ప్రాంతాల్లో సందర్శించి వాటిని గుర్తించారు. ఈ సందర్భంగా ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు మాట్లాడుతూ ముందస్తుగా చిరు వ్యాపారులకు రోడ్లను ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్న వారికి టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ముందస్తుగా సమాచారమిచ్చామని, స్వచ్ఛందంగా తొలగించుకోవాలని లేని పక్షంలో టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగిస్తారని పేర్కొన్నారు. శనివారం నుంచి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

# నేటి నుండి ఘనంగా గరిగుట్ట పెద్దమ్మ జాతర





**మహేశ్వరం, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** గరిగుట్ట పెద్దమ్మ ను కొలిచే భక్తులకు ఏ ఆపద రాకుండా చూసే చల్లని తల్లిగా, అమ్మవారి జాతర నేటి నుంచి మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నారు. బాలాపూర్ మండలం జల్పల్లి మున్సిపాలిటీ లోని 300 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మాదన్నగూడ అటవీ ప్రాంతం మధ్యన గరిగుట్టలో వెలసిన పెద్దమ్మ దేవాలయం నగర శివార్లలోని దట్టమైన అడవిలో జల్పల్లి మున్సిపాలిటీ నుంచి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గరిగుట్ట పెద్దమ్మ అమ్మవారి జాతర ప్రతి యేడు జల్పల్లి ప్రాంతానికి చెందిన పూజారి విఠల్ బాబా, స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులు ఘనంగా నిర్వహిస్తుంటారు. దారి పొడవునా చెట్లకు సున్నం, జాజుతో సుందరంగా అలంకరించారు. దీంతో మాదన్నగూడ అటవీ ప్రాంతం అత్యంత ఆకర్షణీయంగా మారింది. నగరానికి అంత దగ్గరలో ఉన్న అటవీ ప్రాంతాన్ని చూడాలంటే మన రెండు కండ్లు సరిపోవనే చెప్పుకోవచ్చు. రంగారెడ్డి హైదరాబాద్, మహబూబ్ నగర్ పలు జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి అమ్మవారిని 8, 9, 10 తేదీలలో దర్శించుకుంటారు. దట్టమైన మాదన్నగూడ అటవీ ప్రాంతంలో కొలువుతీరిన పెద్దమ్మ తల్లి రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండల పరిధిలోని జల్పల్లి మున్సిపాలిటీ కేంద్రం నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మాదన్నగూడ దట్టమైన అటవీ ప్రాంతంలో పెద్దమ్మ తల్లి వెలిసింది. గోల్కొండను పాలిస్తున్న తానీషా హయంలో పని చేస్తున్న మాదన్న మహేశ్వరం ప్రాంతము నుంచి గుర్రాల మీద మాదన్నగూడ ఆటవీ ప్రాంతం నుంచి ప్రతి రోజు గొల్కొండ కోటకు చేరుకునే వాడట. ఒకసారి ఈ ఆటవీ ప్రాంతం నుంచి తన సైనుకులతో బయలు దేరుతుండగా భారీ వర్షం పడుతుంతో అమ్మవారు వెలిసిన చోట పెద్ద బండరాతి గుహలో దీపం ఏర్పాటు చేసుకొని నిద్రకు ఉపక్రమించాడు. అమ్మవారు కలలో ఆదేశించిన ప్రకారం విగ్రహ ప్రతిష్ట చేశారని ప్రతీతి. ఏండ్ల చరిత్ర ఉన్న ఈ దేవాలయంలో ప్రతి సంవత్సరం జాతరను ఘనంగా నిర్వహిస్తుంటారు. మాదన్న ఈ ప్రాంతంలో విగ్రహ ప్రతిష్ట చేయడంతో ఈ ఆటవీ ప్రాంతానికి మాదన్నగూడ ఆటవీ ప్రాంతంగా పేరొచ్చినట్లు ప్రతీతి. ఆలయ సమీపంలో పంచముఖి దేవాలయం, సమ్మక్క సారక్క గద్దెలను ఏర్పాటు చేశారు. నిప్పుతో జరభద్రం: బుడుమాల యాదగిరి, జల్పల్లి మాజి కౌన్సిలర్ అమ్మవారి జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు అధికారులు నిర్వహించారు. జాతరకు విచ్చేసిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్న అంతరం కట్టెలతో వంట కార్యక్రమాలు చేసుకునేటప్పుడు పలు జాగ్రత్తలు వహించాలి దేవాలయం చుట్టు దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో అగ్ని ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. భక్తులు వంట వండుకునే సమయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. చిన్న పిల్లలను నిప్పు వద్ద దరి చేర నీయకూడదు. వంట పూర్తికాగానే నిప్పును వెంటనే నీటితో ఆర్పివేయాలి. ఈ విషయంలో భక్తులు సహకరించాలని కోరారు. గరిగుట్ట జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య పనులు, మంచినీటి వసతి, విద్యుత్ సౌకర్యం ఏర్పాట్లు చేశాం. కౌన్సిల్ ఆమోదంతో నిర్వహణ కోసం ఇప్పటికే రూ.3 లక్షలు మంజూరు చేశాం. అటవీ ప్రాంతంలో ఉన్న ఆలయానికి రహదారిలో గుంతలను పూడ్చి రోడ్డు ను చదును చేయించాము. పారిశుద్ధ్య పనులు పూర్తి చేయించారు. నీటి వసతి కల్పించాము. జాతరకు వచ్చే భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో అమ్మవారు దర్శించుకుని క్షేమంగా వెళ్లాలన్నారు.

# ఇఓఆర్డి పనితీరును అభినందించిన ప్రజలు



**పెదపూడి, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం లో ప్రజలు ఇఓఆర్డి ఏం.ఎస్.ఎన్.రెడ్డి పనితీరుకి శభాష్ అంటున్నారు మండలం లో దోమల బెడద వుంది అంటూ వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో తెల్లవారకుండానే రోజుకు ఒక్కొక్క గ్రామం చేరుకొని పారిశుధ్య సిబ్బంది పనితీరు పరీక్షిస్తూ తగుసూచన లిస్తున్నారు. అది చూస్తున్న గ్రామాల ప్రజలు ఇఓఆర్డి బాధ్యతలు అంటే ఇలా వుంటాయా అని ఆశ్చర్యపోతున్నారు. ఇంతకు ముందు వున్న ఇఓఆర్డి లు ఎవ్వరూ ఆఫీసుకి మాత్రమే పరిమితం అయ్యేవారని అనుకుంటున్నారు. పర్యవేక్షణలో భాగంగా శుక్రవారం గొల్లల మామిడాడ లో తెల్లవారు జామున పంచాయతీ విస్తరణాధి కారి ఏం.ఎస్.ఎన్.రెడ్డి, పారిశుధ్య సిబ్బందికి సూచనలు ఇచ్చి డ్రై వేస్ట్ మొత్తం పారిశుధ్య సిబ్బందితో ఎత్తించి గ్రామం అంత శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అందరు చెత్తడబ్బాలు ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుందని వివరించారు. గ్రామాలు ఆరోగ్యవంతముగా తయారై ప్రతి గ్రామము దోమలు రోగాలు లేకుండ ఆనంద మయం అవుతుందని ప్రభుత్వం భావిస్తోందని ఇందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.



వేములకొండ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కేసి రెడ్డి దయాకర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ వేములకొండ సర్పంచ్ ఆకుల మంజుల వెంకన్న జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

*-వలిగొండ, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):*

## అక్రమ నల్లా కనెక్షన్లపై ఉక్కు పాదం

### జలమండలి అధికారి నాగారం సెక్షన్ సాయి కిరణ్ గౌడ్



**నాగారం, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** జలమండలి డివిజన్ – 21, సబ్ డివిజన్ – 3 నాగారం సెక్షన్ పరిధిలో ప్రజలు ఎవరైనా అక్రమ నల్ల కనెక్షన్లు కలిగి ఉన్నా, అక్రమ కనెక్షన్ లు పొందుటకు ఎవరైనా పాల్పడితే అలాంటి వ్యక్తుల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సెక్షన్ అధికారి అన్నారు. తీసుకున్న నల్ల కనెక్షన్లకు మోటర్లు పెట్టి వాటర్ తీసుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. దీనివలన మిగతా నల్లా దారులకు తక్కువ నీళ్ల రావటం వాటర్ ప్రెషర్ తక్కువగా ఉంటుందని తెలిపారు. జలమండలి సంస్థకు బకాయిలు లేకుండా నల్లా బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సరఫరా, బిల్లుల సమస్యలు ఏమైనా ఉంటే జలమండలి అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు. సత్వరమే సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తాం అని జలమండలి మేనేజర్ నాగారం సెక్షన్ సాయి కిరణ్ గౌడ్ తెలిపారు.

## రాంపల్లి ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు



**నాగారం. ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపల్లి చౌరస్తాలో సిగ్నల్ వద్ద లారి వెనకాల ఉన్న బైక్ స్కిడ్ అయి లారి కిందికి పోయి గాయలైన మహిళ. వివరాల్లోకి వెళితే ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మహిళ లారీ టైర్ కింద పడడంతో తీవ్ర గాయాలైనటువంటి మహిళను స్థానికంగా జీనియా ఆసుపత్రికి తరలించిన స్థానికులు. రాంపల్లి దాయార గ్రామానికి చెందిన కందాడి ధనలక్ష్మి తన కొడుకుని తీసుకొని ఈసిఐల్ వెళ్తుండగా ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ పై వెళు_న్న తల్లి కొడుకులు బైక్ ముందు భాగం టైర్ స్కిడ్ కావడంతో లారీ ట్యాంకర్ కింద పడిన తల్లి కొడుకులు. తలకు బలమైన గాయం కావడంతో హుటా హుటిన కేర్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం నగరంలోని కేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మహిళ.

## మాతా రమాబాయి గొప్ప మానవతా మూర్తి

### జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి



**గన్నవరం. ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** గన్నవరం జడ్పీటీసీ కార్యాలయంలో రమాబాయి అంబేద్కర్ 127వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డా. బి ఆర్ అంబేద్కర్ గారి చదువుకు వెన్నుముకగా మాత రమాబాయి ఉన్నారని అన్నారు. మన కోసం, మన భవిష్యత్ కోసం తన కన్న పిల్లల్ని పోగొట్టుకున్న మాతృమూర్తి రమాబాయి అని అన్నారు. మాతృత్వానికి నిలువెత్తు నిదర్శనం మాతా రమాబాయి అని, ఇప్పటి తల్లుల లాగ స్వార్థం ఉండి ఉంటే భవంతుల్లో రాజ భోగాలు అనుభవిస్తూ ఉండేది మాతా రమాబాయి అన్నారు. కానీ ఈ దేశ అణగారిన వర్గాల కొరకు తను తన జీవితాన్నే కాక తన పిల్లల జీవితాల్ని కూడా కోల్పోవాల్సి వచ్చిందని అన్నారు. త్యాగం అంటే మగ్జిమ్ గోర్కి వ్రాసిన "అమ్మ" నవలలోని "అమ్మ" పాత్ర కాదు తన కళ్ల ముందరే కన్న బిడ్డలు చనిపోతున్న ఆకాశమంత దుఃఖాన్ని భూమాత లాగ దిగ మింగిన రమాబాయి అని అన్నారు. ఆమే మరణించినా మానవాలి జీవించి ఉన్నన్నాళ్ళు ఆమే జీవించే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సురెడ్డి మాణిమ్మ, ఉయ్యూరు పద్మ, జయ క్రియేషన్ అన్నవరపు జయ లక్ష్మి, ఈద పద్మ, నేతల మేరీ, ఉష, కునాపేరెడ్డి రజిని నాగమణి గౌతమి, పూజిత, వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.

## బోదనం రేవులో పదిలక్షల చేప పిల్లల విడుదల



**బెల్లంకొండ, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** మత్స్య కారుల జీవితాలలో వెలుగు నింపుతున్న మత్స్య శాఖ, పల్నాడు జిల్లా శుక్రవారం మత్స్య కార కుటుంబాల జీవనోపాధి మెరుగుపరుచి వారి జీవితాలలో వెలుగు నింపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందిని జిల్లా మత్స్య శాఖ అధికారి ఎస్.సంజీవ రావు అన్నారు. శుక్రవారం బెల్లంకొండ మండలంలోని బోదనం రేవులోమత్స్యకారుల జీవనోపాధిమెరుగు పరచే దిశగా మత్స్యశాఖలోని ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా 10 లక్షల చేప పిల్లలను మత్స్య శాఖ అధికారులు,వ్యవసాయ శాఖ అధికారులు, నది లైసెన్స్ హోల్డర్లు, సర్పంచ్ ల ఆధ్వర్యంలో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మత్స్యశాఖ అధికారి పర్యవేక్షణలో సీడ్ స్టాకింగ్ కమిటి ఏర్పాటు జరిగినది. ఈ కార్యక్రమంలో కమిటీ లో జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్. సంజీవరావు అధ్యక్షతన,మండల వ్యవసాయ అధికారి డి. కృష్ణయ్య,మాచర్ల మత్స్య శాఖ సహాయ పర్యవేక్షకులు టీ.వీ.ఏ శ్రీనివాసరావు, సత్తెనపల్లి మత్స్యశాఖ సహాయ పర్యవేక్షకులు జి. భాగ్య లత, ఎమ్మార్వో అశ్రపున్నీసా బేగం, ఎంపీడీవో వై.హానిమి రెడ్డి, గ్రామ మత్స్య సహాయకులు వై.పావని, యన్.రమేష్ సిబ్బంది, లైసెన్స్ హోల్డర్ ఏలూరి బ్రహ్మయ్య నాగిరెడ్డిపాలెం సర్పంచ్, ఆర్ అండ్ ఆర్ సెంటర్ న్యాచిట్యాల సర్పంచ్, మన్నెసుల్తాపాలెం సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవాస భారతీయుల పట్ల ట్రంప్ ప్రవర్తన అవమానకరం

### మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



**భువనగిరి, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** అమెరికాలో ప్రవాస భారత విద్యార్థుల పట్ల మానవాళి సిగ్గుపడే విధంగా చేతులకు కాళ్లకు బేడీలు వేసి అవమానకరంగా అమెరికాలోని భారతీయులను వెనక్కు పంపించే విషయంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ వ్యవహారశైలి ఖండిస్తూ భువనగిరి మున్సిపల్ మాజి చైర్మన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బర్రె జహంగీర్ మాట్లాడుతూ అమెరికా ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో మన భారతీయుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ట్రంప్ నేతృత్వంలోని ప్రభుత్వం అమానవీయంగా అన్యాయంగా భారతీయుల పట్ల అత్యంత ఇబ్బందికరంగా ప్రవర్తిస్తుంది. అవమానకరంగా చేస్తున్నటువంటి అంశాలపై మన భారత కేంద్ర ప్రభుత్వం తరఫున ప్రధాని నరేంద్ర మోడీ ఏమి మాట్లాడకుండా నిస్సహాయత వ్యక్తం చేయడం తన చేతగాని తనాన్ని నిరూపిస్తుందన్నారు. భారతీయులను కాపాడటానికి ఎలాంటి చర్యలు తీసుకోక పోవడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ ఆదేశానుసారం ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి పిలుపుమేరకు శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఎండగట్టారు. మోడీ విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో మోడీ నిస్సహాయతను నిరసిస్తూ మన భారతీయులకు అండగా ఉండాల్సిన సమయంలో భారత ప్రభుత్వం తరఫున ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అవమానకరంగా ఉందని భువనగిరి మున్సిపల్ మాజీ ఛైర్మన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేతులకు బేడీలు వేసుకుని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నిరసన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజు మాజీ కౌన్సిలర్ ఈరపాక నరసింహ, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎనగండ్ల సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు మచ్చ నరసింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మడేల్లి రమేష్, పట్టణ సీనియర్ నాయకులు నాయిని వెంకటేష్, బింగి నరేష్, కాలియా నాగరాజు, కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు డాకూరి ప్రకాష్, దండు సందీప్, దండు సాయి, బట్టు మహేందర్, గోద సాయిల్ గౌడ్ జోగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన పిల్లల కోసం.. నులి పురుగులను నులిమేద్దాం

### వైద్యాధికారులు ధనుష్, షాద్, సిరి చందన




**బెల్లంకొండ, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** ఆరోగ్యవంతమైన పిల్లల జీవన విధానంలో భాగంగా నులి పురుగు నిర్మూలన కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని వైద్యాధికారులు ధనుష్ షాద్ సిరి చందన శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ క్రోసూరు మండలంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు అంగన్వాడీలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈనెల ఫిబ్రవరి 10వ తేదీన ఒకటి నుండి 19 సంవత్సరముల మధ్య వయసు గల బాల బాలికల అందరికీ జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రతి బిడ్డను నులి పురుగుల బారిన పడకుండా ఆల్బెండజోల్ మాత్రల ద్వారా నులిపురుగుల రహితంగా సమాజాన్ని తీర్చిదిద్దాలని వారు పేర్కొన్నారు భోజనం చేసిన తర్వాత ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ నులి పురుగుల నుండి రక్షణకు పిల్లలు గోళ్లను చిన్నవిగా శుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కూరగాయలను పండ్లను శుభ్రమైన నీటితో కడగాలని, ఏదైనా తిన్న తర్వాత, మరుగుదొడ్డి వాడిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, బయట తిరిగేటప్పుడు బూట్లు చెప్పులు ధరించాలని, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయరాదని, ఎల్లప్పుడూ మరుగుదొడ్డిని ఉపయోగించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం క్రోసూరు మండలంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు అంగన్వాడీలకు ఆల్బెండజోల్ మాత్రలను ఎంపీడీవోకు అందజేస్తున్న వైద్యాధికారి ధనుష్ ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబశివరావు హెల్త్ సూపర్వైజర్ శివుడు పాల్గొన్నారు.

# ఇష్టపడి చదివితే విజయం ఖాయం

### మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు



**చింతూరు, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** ప్రతి ఒక్క విద్యార్థి ఇష్టపడి చదివితే ఉత్తీర్ణులవడం కష్టం కాదని. మండల విద్యాశాఖ అధికారి జి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్ తీసుకున్నారు. పదవ తరగతి పరీక్షలు ఇంకా నెల రోజులు మాత్రమే ఉన్నందున విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి అత్యుత్తమ మార్కులతో పాస్ అవ్వాలని విద్యార్థులను ఆశీర్వదించారు, ఇష్టపడి చదివితే 10వ తరగతి పాస్ అవ్వడం కష్టమేమి కాదని విద్యార్థులకు ఉపదేశించారు. పాఠశాలలో నిర్వహించే ప్రత్యేక తరగతులకు విద్యార్థులంతా విధిగా హాజరుకావాలని కోరడం జరిగింది,గత విద్యా సంవత్సరం చింతూరు జడ్పీ పాఠశాల డివిజన్ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది అని ఈ సంవత్సరం కూడా ఆ విజయాన్ని చింతూరు జిల్లా పరిషత్ పాఠశాల కైవసం చేసుకోవాలని విద్యార్థులను కోరారు. డివిజన్ స్థాయి, జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మండల విద్యాశాఖ తరఫున ప్రత్యేక బహుమతులు అందజేయబడునని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, ఉపాధ్యాయులు సుబ్బయ్య, సుజాత, స్వాతి, నాగరాజు, పెంటమ్మ, భద్రయ్య, శ్రీరామ్, క్లస్టర్ సి ఆర్ పి బొగ్గ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నాగేంద్ర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి విరాళం



**గన్నవరం, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** గన్నవరం మండలం, గన్నవరం గ్రామ పరిధిలోని మదర్ థెరిసా కాలనీలో గల స్వయంభూ నాగేంద్ర స్వామి ఆలయము నందు శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం పండితులు దిలీప్ కుమార్ ఆచార్యుల చే నిర్వహించారు. ఆలయ పునఃనిర్మాణం నిమిత్తం కూచిపూడి శ్రీనివాసరావు, కృష్ణవేణి దంపతులు లక్ష రూపాయల నగదును విరాళం ఆలయ కమిటీ వారికి అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా కూచిపూడి శ్రీనివాసరావు దంపతులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణ విషయంలో తమ సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలియజేశారు. అలాగే మరికొందరు గ్రామస్తులు కొణిజేటి వెంకట సాయిబాబు, వాణిశ్రీ దంపతులు 10వేల రూపాయల విలువ కలిగిన ఇత్తడి పూజ సామాగ్రి బహుకరించినారు. ఎల్.నాగేశ్వరరావు 25 వేల రూపాయలు, జనగం వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు జనగం శ్రీనివాసరావు ధర్మపత్ని జనగం కృష్ణకుమారి, తెలగం శెట్టి ప్రేమ్ చంద్, మానస దంపతులు, కొల్లి శ్రీనివాసరావు, సరిత దేవి దంపతులు ఐదు వేలు విరాళం అందించినారు. ఆలయ నిర్మాణ నిమిత్తం గోంట్ల బాల శంకర్ 20 సిమెంట్ బస్తాలు విరాళంగా ఇచ్చి ఆలయ నిర్మాణం కోసం తమ వంతు సహాయం అందిస్తున్నారు. ఆలయ నిర్మాణంలో పాలు పంచుకున్న దాతలకు ధన్యవాదాలు తెలుపుతూ, ఆలయానికి విరాళాలు ఇవ్వదలచిన దాతలు ఎవరైనా వస్తురూపంగా కానీ, ధన రూపంగా సహాయము అందించి తోడ్పడవలసినదిగా నాగేంద్ర స్వామి ఆలయ కమిటీ వారు కోరారు.

# రమాబాయి ఆశయాలను కొనసాగిద్దాం



### డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**హసన్‌పర్తి, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** త్యాగానికి ప్రతిరూపమై భారత దేశానికే ఆదర్శంగా అమ్మ రమాబాయి నిలిచిందని, అమ్మ ఆశయాలను, ఆలోచన విధానాలను ముందుకు తీసుకుపోవాలని, అంటరాని పెనుమంటలో వెలివాడల తొలిపొద్దుగా రమాబాయి నిలిచారని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, జిల్లా కార్యదర్శి సిహెచ్ నరేష్ పిలుపు నిచ్చారు. శుక్రవారం హసన్‌పర్తి మండలం దేవన్నపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అమ్మ రమాబాయి 127 వ జయంతి సందర్భంగా డిబిఎఫ్ ఆద్వర్యంలో అమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని అన్నారు. రమాబాయి అంబేద్కర్ తన తొమ్మిదివ ఏటా అంబేద్కర్ ను వివాహం చేసుకోని నలుగురు కుమారులకు జన్మనిచ్చిందని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ తన ఉన్నత చదువులకు విదేశాలకు వెళ్లినపుడు తన ఖర్చులకోసం అమ్మ పస్తులుంటు తన పిల్లలకు ఆరోగ్యం భాగలేకున్న డబ్బులను పొదుపుచేసి అంబేద్కర్ కు మని ఆర్డర్ చేసి తను ఎంచుకున్న మార్గంలో పనిచేస్తూ తన ఆలోచనలో భాగమైందని అన్నారు. పౌష్టికాహారం లోపంతో చివరకు తన పిల్లలు చనిపోతున్న ఏనాడు అంబేద్కర్ ను బాధపెట్టకుండ తను నమ్మిన సిద్దాంతం కోసం, తన ఆశయ సాధనకోసం నిరంతరం పనిచేసిన గొప్ప మానవతా మూర్తి రమాబాయి అన్నారు. రమాబాయి అంబేద్కర్ త్యాగాలను ఈరోజు ప్రపంచ దేశాలలో కొనియాడటం జాతికి గర్వకారణమన్నారు. తినడానికి పౌష్టిక ఆహారం అందక, కుటుంబ భారాన్ని మోయలేక, ఆర్థిక స్థితిగతులతో కొట్టుమిట్టాడుతూ, పిల్లల అనారోగ్య సమస్యలవల్ల ఇబ్బందులు పడూతూ చనిపోయిన కుమిలి పోకుండా తన బాధలను మనసులో దాచుకొని చివరకు రక్త హీనత లోపంతో మరణించి, బానిస సంకెళ్ల నుండి విముక్తి కలగాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకోవాలని, దిశ నిర్దేశం చేసి ఈదేశానికి వెలుగులు నింపిందని, అమ్మ రమబాయి వెలివాడల తొలిపొద్దుగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నాయకులు చుంచు కృష్ణ, ఇసంపల్లి కిరణ్, సింగారపు మహెష్,శ్రీపతి సారయ్య, పొలెపల్లి అయిలయ్య, నందిపాక రాజు, కొమురయ్య, కనకయ్య, సందెల పోలు, స్వామి, బాపురెడ్డి, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఫంక్షన్ హాల్ ను వెంటనే సీజ్ చేయాలి

### దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కు రమణి మల్యాల ఫిర్యాదు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గండి మైసమ్మ లో గల శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ కు మున్సిపల్, గ్రామ పంచాయితి అనుమతులు లేక పోవడమే కాకుండా భవన నిర్మాణం, ఫంక్షన్ హాల్ లో కిచెన్ నిర్మాణం వలన చుట్టుపక్కల కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నా విషయంపై ఆశాజ్యోతి ఉమెన్ నెట్వర్క్ అధ్యక్షురాలు రమణి మల్యాల కు స్థానిక మహిళలు పిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన ఆమె తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ నాయక్ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ గండి మైసమ్మ శ్రీ బాలాజీ గార్డెన్ ఫంక్షన్ హాల్ జిం2 నిర్మాణానికి అమమతులు లేకుండా ఫంక్షన్ హాల్ నిర్మాణం చేయడమే కాకుండా సరైన ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేయకుండా ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టారు. అంతేకాకుండా ఫైర్ యుక్సిడెంట్సు జరిగే అవకశాలు కూడా ఎక్కువుగా కనిపిస్తున్నాయన్నారు. ఈ అక్రమ ఫంక్షన్ హాల్ పై చర్యలు తీసుకోవాల్సిందిగా దుండిగల్ మున్సిపాలిటీ కమీషనర్ ను ఆమె కోరారు. నివాస ప్రాంతాల్లో వాణిజ్య, వ్యాపారాల పేరుతో మహిళలను ఎవరు ఇబ్బందులకి గురిచేసిన సహించేదిలేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులకు లేకుండా చేపట్టిన అక్రమ కట్టడంపై చర్యలు తీసుకుని వెంటనే సీజ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## నేడు విద్యుత్ కు అంతరాయం



**బెల్లంకొండ, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** మండలంలోని బెల్లంకొండ పాపాయపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ అధికారి డి.పవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33 కె.వి, 11 కె.వి, లైన్లు మరమత్తుల కొరకు విద్యుత్ నిలుపుదలను చేపడుతున్నట్లు వారి పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ఇది గ్రహించి శాఖ అధికారులకు సిబ్బందికి సహకరించాలని కోరారు.

## కాంగ్రెస్ తోనే న్యాయవాదుల సమస్యల పరిష్కారం

### అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు కు కృషి

### ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి






**సుల్తాన్ బాద్, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం సుల్తానాబాద్ పట్టణంలో పలువురు పట్టభద్రులను న్యాయవాదులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల చిరకాల వాంఛ అయిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుకు తన వంతుగా కృషి చేస్తానని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అద్భుతంగా ముందుకు వెళ్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం 55 వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తు చేశారు. నాలుగు నెలల ఎమ్మెల్సీ పర్యటనలో చాలా సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వాటన్నిటిని సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత తనపై ఉందని గుర్తు చేశారు. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఒకటో తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తుందని గుర్తు చేశారు. తాను రాజకీయాలు చేయడానికి ఎమ్మెల్సీగా పోటీ చేయడం లేదని కేవలం నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు వెల్లడించారు.

## మహా కుంభమేళాలో సన్యాసిగా మరో నటి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** మాజీ మిస్ ఇండియా, నటి ఇషికా తనేజా మహా కుంభ మేళాలో సన్యాసిగా దర్శనం ఇచ్చింది. ఇషిక ద్వారక–శారదా పీఠానికి చెందిన శంకరాచార్య సదానంద సరస్వతి నుంచి గురుదీక్ష తీసుకుంది. ఇషిక ఇప్పుడు శ్రీలక్ష్మీగా మారింది. అందుకు సంబంధించిన ఫోటోలు నెట్టింట్లో వైరల్ గా మారాయి. ఇందు సర్కార్ సినిమాలో ఒక పాటలో, హద్ సినిమాల్లో నటించింది. 2014 లో గిన్నిస్ వరల్డ్ రికార్డు టైటిల్ కూడా గెలించింది.




# కేంద్రం నిర్ణయంపై సిపిఎం హర్షం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** విశాఖ కేంద్రంగా వాల్తేర్ డివిజన్‌తో కూడిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్రం నిర్ణయించడాన్ని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ స్వాగతిస్తున్నట్లు ఆ పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి జగ్గు నాయుడు తెలిపారు. శుక్రవారం జగదాంబ వద్ద గల పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. విశాఖపట్నం కేంద్రంగా వాల్తేరు డివిజన్‌తో కూడిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్రం చేసిన నిర్ణయం ప్రజా విజయం అన్నారు.

# 150 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు





**ఉప్పల్, ఫిబ్రవరి 7(నిఘా న్యూస్):** ఉప్పల్ పారిశ్రామిక వాడలోని జెర్సీ కంపెనీ ఎదురుగా గల పార్కింగ్ ప్లేస్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం, గోధుమలను ఉప్పల్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం దాదాపు 140 క్వింటాళ్ల పిడిఎస్ రైస్, పది క్వింటాళ్ల గోధుమలు పట్టుకున్నారు వాటితోపాటు ఒక డీసీఎం, రెండు అశోక్ లేలాండ్ ట్రక్కులను స్వాధీనం చేసుకొని డ్రైవర్ వెంకటరెడ్డిని అరెస్ట్ చేశారు. పోలీసులు మొత్తం సీజ్ చేసిన 150క్వింటాళ్ల రైస్, గోధుమలు డ్రైవరు వెంకటరెడ్డిని, మూడు వాహనాలు పోలీస్ స్టేషన్‌కు తరలించి దర్యాప్తు చేస్తున్నారు పరార్‌లో ఉన్న నిందితుడు అంబర్పేట్ నివాసి కోసం గాలిస్తున్నారు. ఈ మేరకు ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం



**బాలాపూర్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతంలో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకుండా ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. పేదలు వారికున్న చిన్న స్థలాలలో నివాస గృహాలు ఏర్పరుచుకుంటే అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని సవాలక్ష కారణాలతో టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేస్తున్నారు. అయితే కార్పొరేషన్ 24వ డివిజన్ అల్మాస్గూడ నుండి గుర్రం గూడా వెళ్లే ప్రదాన రహదారిలో విశాఖనగర్ రోడ్ నెంబర్ 5, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ పక్కన జీ ప్లస్ టూ రెసిడెన్షియల్ అనుమతులు పొంది కమర్షియల్ జీ ప్లస్ త్రీ గా అక్రమ నిర్మాణం చేపడుతున్నారని అన్నారు. మున్సిపల్ అధికారులు 2019 మున్సిపల్ చట్టం ప్రకారం నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని ఆయన మున్సిపల్ కమిషనర్ ను కోరారు.

## అగ్రీ వర్సిటీని... అంతర్జాతీయ స్థాయికి

# తీసుకెళ్లేందుకు ప్రణాళికలు





### ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 7(నిఘా న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రణాళికల్ని రూపొందిస్తున్నామని ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య అన్నారు. అందులో భాగంగా అమెరికాలోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయం అయిన ఆబర్న్ విశ్వవిద్యాలయంనకు చెందిన ఉన్నత స్థాయి బృందం శుక్రవారం ఉపకులపతి ఆల్దాస్ జానయ్య, ఇటీవల నియమితులైన పూర్తిస్థాయి విశ్వవిద్యాలయ అధికారులతో అగ్నివర్సిటీ పరిపాలన భవనంలో సమావేశం అయింది. అంతర్జాతీయ సంస్థలతో విస్తృతంగా ఒప్పందాలు కుదుర్చుకుని బోధన, పరిశోధన తదితర రంగాల్లో పరస్పరం కలిసి పనిచేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు జానయ్య ఆ బృందానికి తెలిపారు. అమెరికా దేశంలోని అలబామా రాష్ట్రానికి చెందిన ఈ ఆబర్న్ విశ్వవిద్యాలయం ప్రతినిధి బృందం గ్రాడ్యుయేట్ స్కూల్ డీన్, మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ జార్జ్ ఫ్లవర్స్ నేతృత్వంలో ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్యతో అనేక అంశాలపై చర్చించారు. విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి, ప్రస్తుత రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి, అగ్రికల్చర్ ప్రొడక్షన్ కమిషనర్ రఘునందన్ రావు, గతేడాది ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ రెండు విశ్వవిద్యాలయాల మధ్య ఒప్పందం కుదిరేలా చేశారని జానయ్య అన్నారు. తద్వారా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన ఇద్దరు విద్యార్థులు తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సాయంతో ఆబర్న్ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించడానికి వెళ్లారని వివరించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి పి జెటిఏయు నుంచి ఆబర్న్ విశ్వవిద్యాలయంతో పాటు ఇతర ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలకి 8-10 మంది విద్యార్థులని పంపించడానికి అవసరమైన ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపనున్నట్లు ఉపకులపతి తెలిపారు. అదేవిధంగా ఎమ్మెసి విద్యార్హతతో వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న వారు కూడ పీహెచ్డీ పూర్తి చేసి సాంకేతిక పరిజ్ఞానం, ప్రతిభ, సామర్థ్యాన్ని పెంపొందించుకొని మరల ఇక్కడే పనిచేసే అవకాశాలని పరిశీలిస్తామని తెలిపారు. తర్వాత రాజేంద్రనగర్ లోని వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో ఆబర్న్ విశ్వవిద్యాలయ బృందం ప్రతినిధులు డిగ్రీ చివరి సంవత్సర విద్యార్థులతో సమావేశం అయ్యారు. ఆబర్న్ విశ్వవిద్యాలయంలో ప్రవేశ ప్రక్రియ గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ సి.హెచ్. విద్యాసాగర్, పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం, విస్తరణ సంచాలకులు డాక్టర్ యాకాద్రి, పీజీ స్టడీస్ డీన్ డాక్టర్ ఈశ్వరి, విశ్వవిద్యాలయ అంతర్జాతీయ కార్యక్రమాల విభాగం సంచాలకులు డాక్టర్ రాములు, సీనియర్ ప్రొఫెసర్లు డాక్టర్ జెల్లా సత్యనారాయణ, డాక్టర్ రఘురామిరెడ్డి, డాక్టర్ జమునా రాణి, ఆబర్న్ విశ్వవిద్యాలయ డైరెక్టర్ డాక్టర్ షీనా స్టీవార్ట్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వృషాంక్ రాఘవ్, డీన్ ఆఫ్ కాలేజీ ఆఫ్ ఫారెస్ట్రీ, వైల్డ్ లైఫ్ అండ్ ఎన్విరాన్మెంట్ డాక్టర్ జానకి అలవలపాటి, ప్రొఫెసర్ డాక్టర్ గోవింద్ కన్నన్ పాల్గొన్నారు.

# ట్రస్మా ఆధ్వర్యంలో పాఠశాలల స్పోర్ట్ మీట్

**ఖోఖో క్రీడలను ప్రారంభించిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి**



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** స్పోర్ట్స్ మీట్‌లో దాదాపుగా 70 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కబడ్డీ, ఖోఖోతో పాటు పాటల పోటీలు వకృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్మా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కే శ్రీనివాసచారి ప్రధాన కార్యదర్శులు జి తిరుపతి రెడ్డికే నర్సిరెడ్డి కోశాధికారి కే శ్రీకాంత్ గండిమైసమ్మ అధ్యక్షులు బి. ప్రవీణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి అంబ దాస్, కోశాధికారి సంజయ్ బాచుపల్లి మండల అధ్యక్షులు ఆదినారాయణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వనజ, జిల్లా కోశాధికారి పరశురామ్ గౌడ్ మండల వైస్ ప్రెసిడెంట్లు ఛాయాదేవి పవన్ కుమార్ మేరీ రేణుక కే శ్రీనివాస్, పర్వీన్ సుల్తానా సారిక మండల జాయింట్ సెక్రటరీలు సుబ్బా రెడ్డి రవి రాజా బల్వన్త్ అరుంధతి శకుంతల సాయి కుమార్ రాష్ట్ర బాధ్యులు ఈశ్వర్ రెడ్డి బాలరాజు, జియస్.రాజు జిల్లా బాధ్యులు షబానా అఫ్రోజ్ ,వివిధ పాఠశాలల కరెస్పాండెంట్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని రక్షించాలని సిపిఎం వినతి



**అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని తట్టి అన్నారం గ్రామం సర్వే నెంబర్ 127/1 ప్రభుత్వ భూములో అక్రమ నిర్మాణాలు తొలగించి ప్రభుత్వ భూమిని సర్వే చేసి రక్షించాలని కోరుతూ శుక్రవారం అబ్దుల్లాపూర్ మెట్ తహసిల్దార్ సుదర్శన్ రెడ్డికి సిపిఎం నేతలు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ మాట్లాడుతూ తట్టి అన్నారంలో సర్వే నెం. 127/1 లో రెండు సంవత్సరాల క్రితం రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి హద్దు రాళ్లు పాతినప్పటికీ, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు , స్థానిక ప్రజా ప్రతినిధులు కలిసి అట్టి భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నా ఫారెస్ట్ అధికారులు కానీ రెవిన్యూ అధికారులు కానీ చూసి చూడనట్లుగా ఉంటున్నారని అన్నారు. అర్హులైన పేదలు గుడిసెలు వేసుకుందాం అని పోతే వారిపైన కేసులు పెడుతున్నారని, మున్సిపాలిటీ విధుల నుండి సిసి రోడ్లు కూడా వేశారు అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని అన్నారు. కావున వెంటనే రెవిన్యూ అధికారులు స్పందించి అందులో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం తొలగించి ఆ భూమి మొత్తానికి ఫెన్సింగ్ వేసి రక్షించాలని గ్రామవాసులు కోరారు. ఈ కార్యక్రమంలో మునీందర్ రెడ్డి , సర్వయ్య, సుక్క రవి, ఎండి యాకూబ్ సుధాకర్ బిక్షపతి పాల్గొన్నారు.



# మావోయిస్టు యాక్షన్ టీం సభ్యుల సమాచారం ఇవ్వండి

**లక్షల రూపాయల నజరానా తీసుకెళ్లండి**

**వారాంతపు సంతలో ప్రచారం**

**చింతూరు, ఫిబ్రవరి 7(నిఘా న్యూస్):** మావోయిస్టుల యాక్షన్ టీం సభ్యుల సమాచారం తమకు తెలియజేయాలని అలా తెలియజేసిన వారికి ఐదు నుండి 10లక్షల రూపాయల నజరానా ఉంటుందని చింతూరు యస్ ఐ రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏడుగురాళ్లపల్లి సంతలో విస్తృత ప్రచారం చేశారు. ఆంధ్ర, ఒడిశా రాష్ట్రాల సరిహద్దుల్లో సంచరిస్తున్న గిరిజన ద్రోహులైన మావోయిస్టు యాక్షన్ టీం సభ్యుల సమాచారాన్ని తమకు అందించాలని సంతలో విస్తృత ప్రచారం చేశారు. ఈ మేరకు 18 మంది పేర్లతో కూడిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఎవరైనా కనిపిస్తే తమకు గాని, ఉన్నతాధికారులైన సిఐ, డియస్‌పి, ఒయస్‌డి, యస్‌పిలకు సమాచారం ఇస్తే లక్షల రూపాయల నజరానా ఉంటుందని సమాచారం తెలిపిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫిరంగినాలపై అక్రమ నిర్మాణాలు

**కఠిన చర్యలు తీసుకోవాలని హైడ్రాకు ఫిర్యాదు**

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** ఫిరంగినాలపై అక్రమ నిర్మాణాలు చేసిన హైదరాబాద్ గ్రాండ్ హోటల్ ఇతర నిర్మాణాల పైన చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్.యాదగిరి మండల కార్యదర్శి నర్రగిరి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఫిరంగి నాలా పైన బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టి హోటల్స్ నడుపుతున్న హైదరాబాద్ గ్రాండ్ హోటల్ యాజమాన్యం పైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు హైడ్రాకు సూచించారు. గతంలో ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా నాలాపై నిర్మాణాలను హైడ్రా గుర్తించి అక్రమ నిర్మాణాల పైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ గ్రాండ్ హోటల్ పైన చర్యలు తీసుకునే వరకు సిపిఐ పోరాటం కొనసాగిస్తుందని అన్నారు.

# పదో తరగతి బాలిక ఆత్మహత్య

**ఉప్పల్, ఫిబ్రవరి 7( నిఘా న్యూస్):** పదవ తరగతి విద్యార్థిని సూసైడ్ చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై మధు తెలిపిన వివరాల ప్రకారం రామం తాపూర్ ఇందిరానగర్ కు చెందిన పావని కూతురు పవిత్ర(15) గాంధీ నగర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో పదవ తరగతి చదువుతుంది. అనారోగ్య కారణాల వల్ల ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి సీలింగ్ ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మధు తెలిపారు.

# శంషాబాద్ ఇన్ ఫ్రంట్ జీసస్ స్కూల్లో దారుణం

- ఒకటవ తరగతి బాలిక పట్ల డ్రైవర్ జోసెఫ్ రెడ్డి అసభ్య ప్రవర్తన
- పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేసిన ఎస్ఎఫ్ఐ నేతలను అరెస్ట్ చేసిన పోలీసులు




**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 7(నిఘా న్యూస్):** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇన్ ఫ్రంట్ జీసస్ స్కూల్‌లో దారుణం చోటుచేసుకుంది. ఇన్ ఫ్రంట్ జీసస్ స్కూల్ లో ఒకటవ తరగతి చదువుతున్న, ఆరు సంవత్సరాల బాలికపై, అదే స్కూల్లో బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్న జోసెఫ్ రెడ్డి అనే వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడు. విషయాన్ని బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో స్కూల్ వద్దకు చేరుకున్న తల్లిదండ్రులు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు. డ్రైవర్ జోసేఫ్ రెడ్డి ని విధులనుండి తొలగించి తక్షణమే అరెస్ట్ చేసి మళ్ళీ విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్కూల్ వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళనకు దిగారు. స్కూల్ వద్దకు చేరుకున్న పోలీసులు ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించే ప్రయత్నం చేయగా పోలీసులకు ఎస్ఎఫ్ఐ నేతలకు మధ్య కొద్దిసేపు తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం, ఎస్ఎఫ్ఐ నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ తరలించారు. తమ బిడ్డ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తారని ఇన్ ఫ్రంట్ జీసస్ స్కూల్‌కు పంపిస్తే డ్రైవర్ ఇలా ప్రవర్తించడం ఏంటని బాలిక తల్లిదండ్రులు వాపోయారు. ఇలాంటి దుర్మార్గులను చట్టం పరంగా కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేయాలంటూ బాలిక తల్లిదండ్రుల పోలీసులను వేడుకున్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com